ప్రజాపక్షం
జిల్లా అనుబంధం
కరీంనగర్ సిరిసిల్ల పెద్దపల్లి జగిత్యాల నిర్మల్
ఆదిలాబాద్ మంచిర్యాల నిజామాబాద్ కామారెడ్డి
సోమవారం | 16 మార్చి , 2026 | పేజీలు :06

## భారీ సైబర్ క్రైమ్ ముఠా గుట్టురట్టు




వివరాలు మెయిన్‌లో...

# ఏం వండేటట్లు లేదు.. ఏం తినేటట్లు లేదు

### గ్యాస్ సిలిండర్లు దొరకక వంటకు తిప్పలు
### టిఫిన్స్ ధరలు పెంపు
### జిల్లాలో గ్యాస్ కొరత లేదు డీఎస్ఓ శ్రీకాంత్‌రెడ్డి



**ప్రజాపక్షం/నిజామాబాద్:**గ్యాస్ సిలిండర్లు దొరకక జిల్లా ప్రజలు నానా ఇబ్బందులు పడుతున్నారు. ఇటు ఇళ్లకు, అటు హోటల్స్‌లలో గ్యాస్ దొరకకపోవటంతో ఏం తినేటట్లు లేదు. ఏం వండేటట్లు లేదన్న తీరుగా మారింది. బయటకు వెళ్లి తిందామన్న టిఫిన్ సెంటర్లు చాలా మట్టుకు మూసి వేయటంతోఉ న్న కాస్త హోటల్స్ లలో ధరలు పెంచటంతో ప్రజలపై భారం పడిందని చెప్పాలి. ప్రభుత్వ అధికారులు మాత్రం గ్యాస్‌కు ఎలాంటి ఇబ్బందులు లేవు. గ్యాస్ సిలిండర్లపై ఆందోళన వద్దు, అవసరాలకు సరిపడా అందుబాటులో ఉందని అవగాహన కల్పిస్తున్నప్పటికీ ఏజెన్సీలలో మాత్రం గ్యాస్ ఆన్‌లైన్ బుకింగ్ కాకపోవటంతో బుకింగ్ అయిన ఇవ్వక పోవటంతో పరిస్థితి మరింత ఇబ్బందిగా మారింది. ముందస్తుగా సిలిండర్లు బుక్ చేసుకోవటంతో పరిస్థితి మరింత ఇబ్బందిగా మారింది. కొంతమంది ముందస్తుగా సిలిండర్లు బుక్ చేసుకోవటంతో ఈ పరిస్థితి ఏర్పడుతుందని చెబుతున్నప్పటికీ ఇక రానున్న రోజుల్లో దొరకదోనన్న భయంతో ముందస్తు బుకింగ్ చేసుకుని క్యూలైన్‌లో ఉంటున్నామని కొందరు వినియోగదారులు చెబుతున్నారు. యుద్ధం కారణంగా మరింత కొరత ఏర్పడితే ఇబ్బందులు పడే కన్న ముందే తీసుకుందామని ఆలోచించటంతో అవసరం లేని వారు కూడా బుక్ చేస్తున్నారని, అందుకే ఆన్‌లైన్ బుకింగ్ కావటం లేదని ఏజెన్సీలు చెబుతున్న మాట. కొన్ని చోట్ల ఏజెన్సీలు, గ్యాస్‌బాయ్‌లు వినియోగదారులకు ఇవ్వాల్సినవి బ్లాక్‌లో అమ్ముతుండటంతో జిల్లాలో కొరత లేకున్న కృత్రిమ కొరత ఏర్పడుతుంది. పట్టణాల్లో ఉద్యోగులు నిరుద్యోగులు విద్యార్థులు సైతం పొద్దున సాయంత్రం రోడ్‌సైడ్‌తక్కువ ధరకు నిర్వహించే హోటల్స్‌లలో తింటుంటాడు. నగరంలోని పలు కూడళ్లలో కర్రి పాయింట్లలో కొనుగోలు చేస్తుంటారు. ఆరోగ్యం దృష్ట్యా సాయంత్రం ఎక్కువగా గోధుమ, జొన్న రొట్టెలకు అలవాటు పడిన ప్రజలపై కూడా గ్యాస్ భారం పడింది. గ్యాస్ కొరత లేదని రాష్ట్ర మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి, జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి, డీఎస్ఓ శ్రీకాంత్ రెడ్డి సైతం పలుమార్లు ప్రకటనలో తెలిపిన విషయం విధితమే కాగా గృహావసరాలకు మూడు,నాలుగు రోజుల్లో అందిస్తున్నామని చెప్పిన అది పూర్తిస్థాయిలో అమలు కావటం లేదని ప్రజలు ఆరోపిస్తున్నారు. అధికారుల ఆదేశాలను లెక్క చేయకుండా కొరత సృష్టిస్తున్న ఏజెన్సీలపై ఎలాంటి చర్యలు తీసుకుంటారో వేచి చూడాల్సిందే. ఇకనైనా ఏజెన్సీలపై చర్యలు చేపట్టి డోమెస్టిక్ సిలిండర్లు పక్కదారి పట్టకుండా అధికారులుచర్యలు చేపట్టాలని జిల్లా ప్రజలు కోరుతున్నారు.

**పెళ్లిళ్లకు గ్యాస్ ఇక్కట్లు :**
ఉమ్మడి జిల్లావ్యాప్తంగా ఆదివారం వందల సంఖ్యలో వివాహాది శుభాకార్యాలు ఉండగా గ్యాస్ కొరతకు ఇక్కట్లు తప్పలేదు.కమర్షియల్ సిలిండర్లు దొరకక పోవటంతో కట్టెలు, బొగ్గుల పొయ్యిలపై వండాల్సిన పరిస్థితి ఏర్పడింది. పెళ్లిళ్ల ముహూర్తాలు ముందుగానే ఖరారు అవ్వటంతో మండపంలో వంటలు చేసేందుకు ఒప్పుకున్న క్యాటరింగ్ నిర్వాహకులు బ్లాక్‌లో సిలిండర్లు కొనుగోలు చేయాల్సి వస్తుందని తెలుస్తుంది.ఒప్పుకున్నందున ఇబ్బందులు కాకుండా ఎలాగోలా తంటాలు పడుతున్నారట.గ్యాస్ కొరతతో వివాహాల కుటుంబాలకు, క్యాటరింగ్ వారికి మధ్య ధరలలో వ్యత్యాసం వస్తున్నాయని, లక్షలు ఖర్చు చేసి హంగులు ఆర్భాటాలు కాదు వచ్చిన అతిథులకు భోజనం పెట్టడమే ముఖ్యమని భావించి గ్యాస్ కోసం ఎన్నో పాట్లు పడుతున్నారు.

**టిఫిన్స్ ధరలు పెంపు :**గ్యాస్ సిలిండర్లు కొరతతో టిఫిన్స్ సెంటర్ యజమానులు ధరలు పెంచారు. రూ.20 ఉన్న ధరలు 30 కి పెంపు 30 ఉన్న ధరలు 40 కి పెంచటంతో ప్రజలపై భారం పడుతుంది.సిలిండర్లు దొరకక,కస్టమర్లకు ఇబ్బందులు కలగకుండా చూసేందుకు కట్టెలు, బొగ్గులపై వండుతున్నామని వారం రోజులగా తిరుగుతున్న గ్యాస్ దొరకకపోవంతో నానా కష్టాలు పడుతున్నామని రోడ్డు సైడ్ హోటల్ యజమాని దాస్ తెలిపారు. ప్రభుత్వం అధికారులు చర్యలు తీసుకుని గ్యాస్ సిలిండర్ల కొరత సమస్యను పరిష్కరించాలని హోటల్ యమాజనులు కోరుతున్నారు.

**జిల్లాలోగ్యాస్ కొరత లేదు :డీఎస్ఓ శ్రీకాంత్‌రెడ్డి**
నిజామాబాద్ జిల్లాలో గ్యాస్ కొరత లేదు. ఆన్‌లైన్‌లో బుకింగ్ చేసుకున్న వినియోగదారులకు మూడు, నాలుగు రోజుల్లో గృహావసరాలకు డోమెస్టిక్ సిలిండర్లు పంపిణీ చేస్తున్నాం. జిల్లా ప్రజలు ఎలాంటి ఆందోళన చెందాల్సిన అవసరం లేదు. జిల్లాలో 33 గ్యాస్ ఏజెన్సీల ద్వారా 591769 గ్యాస్ కనెక్షన్లు ఉన్నాయి. ఫిబ్రవరి 13 నాటికి గహావసరాలకు 10850 సిలిండర్లు అందుబాటులో ఉన్నాయని ఫిబ్రవరి 14 వనరే డోమెస్టిక్ సిలిండర్లు 13404, కమర్షియల్ 887 అందుబాటులో ఉన్నాయని తెలిపారు. ఎక్కడ కొరత లేదని వారంలోపు అంత సర్దుకుంటుందని ప్రజలు ఎలాంటి అపోహాలను నమ్మొద్దని సూచించారు. జిల్లాలో ఏజెన్సీలు ఎవరైనా కృత్రిమ కొరత సృష్టించి బ్లాక్‌లో అమ్మినట్లయితే నిత్యావసర సరుకుల చట్టం 1955 ప్రకారం కఠిన చర్యలు తీసుకుంటాం

**కరెంట్ పొయ్యిలకి గిరాకీ :**
గ్యాస్ సిలిండర్ సమయానికి బుక్ కాకపోవటంతో ప్రత్యామ్నాయ మార్గమైన కరెంట పోయ్యిలకు ఆదరణ పెరిగింది. నగరంలోని ప్రజలు ఒకేసారి ఎక్కువ సంఖ్యలో కొనుగోలు కోసం ఎగబడటంతో వందల సంఖ్యలో పొయ్యిలు అమ్ముడయ్యాయి. మార్కెట్‌లో కరెంట పొయ్యిలషాటేజ్ ఏర్పడింది. ప్రభుత్వం అర్హులకు 200 ఉచిత విద్యుత్ ఇస్తున్న సమయంలో మరో 50100 యూనిట్లు ఉచితంగా ఇచ్చినట్లయితే గ్యాస్ కొరతను కొంతవరకు తగ్గించవచ్చని రాజకీయ విశ్లేషకులు భావిస్తున్నారు.

## ముందే వికసించిన 'మే' పుష్పం

### నస్పూర్ సీతారాంపల్లిలో ప్రకృతి ప్రేమికుల సందడి



**ప్రజాపక్షం / శ్రీరాంపూర్ :**సంవత్సరానికి ఒకసారి మాత్రమే వికసించే అరుదైన మే పుష్పం ఈసారి ముందుగానే మార్చి రెండో వారంలోనే వికసించి ప్రకృతి ప్రేమికులను ఆకట్టుకుంటోంది. మంచిర్యాల జిల్లా నస్పూర్ సీతారాంపల్లికి చెందిన సింగరేణి ఆర్‌కె 7 కార్మికుడు రాజ్ కుమార్ ఇంటి వద్ద ఈ పుష్పాలు పూశాయి. రెండేళ్ల క్రితం నర్సరీ నుంచి తెచ్చిన దుంపలను నాటగా మొదటి ఏడాది ఒక పువ్వు పూయగా.. ఈసారి ఏకంగా నాలుగు పుష్పాలు వికసించడం విశేషం. ఫుట్ బాల్ లిల్లీ, బ్లడ్ లిల్లీగా పిలిచే ఈ పుష్పం భారతదేశంలో మే పుష్పంగా ప్రసిద్ధి చెందింది. సాధారణంగా ఏప్రిల్ మే మాసాల్లో పూసే ఈ మొక్క దుంప రకానికి చెందినది. ఇసుక నేలలో బాగా పెరిగే ఈ మొక్కలకు ఒక్కో దుంపకు ఏడాదికి ఒక పువ్వు మాత్రమే పూస్తుంది. అకాలంగా వికసించిన ఈ ఎర్రటి పుష్పాలను చూసేందుకు స్థానికులు ఆసక్తిగా తరలివస్తున్నారు. పర్యావరణ పరిరక్షణ కోసం ప్రతి ఒక్కరూ చెట్లు నాటి వాటిని సంరక్షించాలని ఈ సందర్భంగా రాజ్ కుమార్ సూచించారు.

## కడుపులోనే ఛిద్రమవుతున్న కలలు



వివరాలు మెయిన్‌లో...

## పోచమ్మ బోనాలు

**ప్రజాపక్షం/చొప్పదండి:**మండలంలోని గుమ్లాపూర్ గ్రామంలో ఆదివారం గౌడ కులస్థుల ఆధ్వర్యంలో ఎల్లమ్మ పట్నాల ఉత్సవాల్లో భాగంగా పోచమ్మ బోనాలు ఘనంగా నిర్వహించారు. మహిళలు బోనం ఎత్తుకుని డప్పు చప్పుళ్ళ, డీజె పాటల మధ్య శివసత్తుల పూనకాలతో గ్రామవీధుల గుండా తరలి వెళ్తుండా పెద్దలు, పిల్లలు నృత్యం చేస్తూ సందడి చేశారు. పోచమ్మ తల్లి గుడికి చేరుకుని బోనాన్ని నైవేద్యంగా సమర్పించి మొక్కులు చెల్లించారు. పోచమ్మ ఆశీస్సులు గౌడ కులస్తులపై గ్రామ ప్రజలపై ఎల్లవేళలా ఉండాలని వేడుకున్నామన్నారు. సిద్ధోగ మహోత్సవానికి పెద్ద ఎత్తున భక్తులు తరలి వచ్చి రేణుక ఎల్లమ్మ తల్లి ఆశీస్సులు పొందాలని కోరారు. కార్యక్రమంలో గౌడ సంఘం అధ్యక్షుడు పెరమాండ్ల రాజాగౌడ్, ఉపాధ్యక్షుడు బొడిగె రాజేశం గౌడ్, కార్యదర్శి పెరుమాండ్ల కనుకయ్య గౌడ్, బీసావేణి రాజశేఖర్ గౌడ్, బొడిగె మల్లేశం గౌడ్, బీసావేణి పర్శరాములు గౌడ్, మహేష్ గౌడ్, యూత్ ప్రెసిడెంట్ పెరుమాండ్ల పర్శరాములు గౌడ్, బుర్ర మనోజ్ గౌడ్, కైరి అజయ్ గౌడ్, బుర్ర దినేష్ గౌడ్ తదితరులున్నారు.

## వైభవంగా గట్టుమల్లిఖార్జున స్వామి నాగవెల్లి

**ప్రజాపక్షం/చొప్పదండి:**చొప్పదండి పట్టణంతో పాటు మల్లన్నపల్లి, కొలిమికుంట మూడు గ్రామాల సరిహద్దులో వెలసిన శ్రీగట్టు మల్లిఖార్జున స్వామి కార్యక్రమం ఆదివారం అత్యంత వైభవంగా నిర్వహించారు. మహాశివరాత్రి నేపథ్యంలో కళ్యాణం నిర్వహించగా ఆదివారం ముత్యాల పందిరిలో పంచముగ్గుల పట్నంపై కేతమ్మ, భ్రమరాంభిక సహిత మల్లిఖార్జున స్వామివార్లకు ఒగ్గు పూజారులు నాగవెల్లి జరిపించారు. అధిక సంఖ్యలో భక్తులు పాల్గొని కన్నుల పండువగా వీక్షించారు. ఉగాది పండుగ పురస్కరించుకుని ప్రతి యేటా నిర్వహించే అగ్ని గుండాలు ఏర్పాటు చేశారు. దేవతా మూర్తులను ఎత్తుకొని భక్తి భావంతో పూజారులు, భక్తులు అగ్ని గుండాల ప్రవేశం చేశారు. ఈ సంధర్బంగా భక్తులు బోనాలు సమర్పించి మొక్కులు చెల్లించుకున్నారు. అనంతరం అన్న ప్రసాదవితరణలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో కాట్నపల్లి సర్పంచ్ గన్ను శ్రీనివాస్‌రెడ్డి, కొలిమికుంట సర్పంచ్ చొక్కల్ల తిరుపతి, డైరెక్టర్‌లు సత్తు నర్సయ్య, భక్తు మల్లయ్య, లచ్చయ్య పాల్గొన్నారు.

## రెడ్డి సంఘం నూతన కార్యవర్గం ఎన్నిక



**ప్రజాపక్షం/చొప్పదండి:**చొప్పదండి మండలంలోని గుమ్లాపూర్ రెడ్డి సంఘం ఎన్నికలు ఆదివారం నిర్వహించగా అధ్యక్షుడిగా వొంటెల గంగారెడ్డి గెలుపొందారు. ఉపాధ్యక్షులుగా ఎడవెల్లి రాజిరెడ్డి, ప్రధాన కార్యదర్శి వెల్మ బాపిరెడ్డి, కోశాధికారి రూపిరెడ్డి, హనుమంతరెడ్డిలను ఎన్నుకున్నారు. కార్యక్రమంలో కుర్మాచలం రత్నాకర్, బొడిగె రాములు, రెడ్డి సంఘ సభ్యులు పాల్గొన్నారు.

## బకాయిల విడుదలకు పోరు దీక్షలో బిసి నాయకులు



**ప్రజాపక్షం/కరీంనగర్‌టౌన్:**విద్యార్థుల ఫీజు రీయంబర్స్‌మెంట్ బకాయిలు విడుదల చేయాలని బిసి విద్యార్థి సంఘం ఆధ్వర్యంలో చేపట్టిన పోరుదీక్షలో బిసి సంక్షేమ సంఘం జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ రాచమల్ల రాజు, జిల్లా ప్రధాన కార్యదర్శి దొగ్గలి శ్రీధర్‌లు పాల్గొన్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధులుగా బిసి సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షుడు జాజుల శ్రీనివాస్ గౌడ్, రాష్ట్ర శాసనమండలి సభ్యుడు సిరికొండ మధుసూధనచారి, ఎల్. రమణ, మాజీ గవర్నర్ బండారు దత్తాత్రేయ, మాజీ మంత్రి శ్రీనివాస్ గౌడ్‌లు పాల్గొని మాట్లాడారు. రాష్ట్ర ప్రభుత్వం విధ్యార్థుల ఫీజు బకాయిలు విడుదలలో జాప్యం చేస్తూ వారి చదువులు కుంటుపడేలా చేస్తుందని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రస్తుత ప్రభుత్వం గత ప్రభుత్వ బకాయిలు విడుదల చేయకపోవడం బాధ్యత రాహిత్యం అన్నారు. అలాంటప్పుడు గత ప్రభుత్వ పన్నుల బకాయిలను ఎందుకు వాడుకుంటున్నారని ప్రశ్నించారు. అసెంబ్లీ శాసన మండలిలో బిఆర్‌ఎస్ తరపున ఈ ఫీజు బకాయిలపై మాట్లాడుతామని నాయకులు తెలిపారు. ఇప్పటికైనా బేషరతుగా విద్యార్థుల బకాయిలు రూ.500 కోట్లు వెంటనే విడుదల చేయాలని, లేని పక్షంలో అసెంబ్లీని ముట్టడిస్తామని ప్రభుత్వాన్ని హెచ్చరించారు.

## ఘనంగా ఉగాది కవిసమ్మేళనం

### ముఖ్య అతిథిగా హాజరైన మున్సిపల్ చైర్మన్ మైలారపు లింబాద్రి



**ప్రజాపక్షం/మెట్‌పల్లి:**మెట్‌పల్లి పట్టణంలో ఉగాది కవి సమ్మేళన కార్యక్రమం జరిగింది ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మెట్‌పల్లి మున్సిపల్ చైర్మన్ మైలారపు లింబాద్రి పాల్గొన్నారు.ఈ కవి సమ్మేళన కార్యక్రమంలో లింబాద్రి మాట్లాడుతూ ఉగాది విశిష్టత గురించి చెబుతూ ఈ కొత్త సంవత్సరం పట్టణ ప్రజలు అందరి జీవితాల్లో సుఖ సంతోషాలు నిండాలని ఆకాక్షించారు. ఈ కార్యక్రమంలో సుమారు 50 మంది కవులు తమ కవితలను వినిపించారు.కుమారి రవళి తన శాస్త్రీయ నృత్య ప్రదర్శన ద్వారా అందరినీ అలరించారు. ఈ కవిసమ్మేళనంలో,బెజ్జారపు మురళి 20వ వార్డు కౌన్సిలర్ మాసుల ప్రవీణ్ కుమార్ శ్రీ బొడ్ల నగేష్, జాతీయ సాహిత్య పరిషత్ అధ్యక్షులు నంబి రాజేంద్ర శర్మ గారు, ప్రధాన కార్యదర్శి మర్రి భాస్కర్ గారు, శ్రీమతి మాడిశెట్టి భూలక్ష్మి.శ్రీమతి కట్కం కవిత ,గుంటుక అశోక్,పెండెం శివానందం. సొప్పరి శ్రీనివాస్ గుర్రాల మాధవ్,పట్టణ ప్రముఖులు కవులు పాల్గొన్నారు.

## ఉచిత కంటి వైద్య శిబిరానికి విశేష స్పందన




**ప్రజాపక్షం/మెట్‌పల్లి :**మెట్‌పల్లి మండలం సత్తక్కపల్లె గ్రామంలో ప్రతిమ ఫౌండేషన్ ఆధ్వర్యంలో, నగునూరు ప్రతిమ ఆసుపత్రి సహకారంతో ఆదివారం నిర్వహించిన ఉచిత నేత్ర వైద్య శిబిరానికి విశేష స్పందన లభించింది. ఈ శిబిరాన్ని గ్రామ సర్పంచ్ మహేందర్ రెడ్డి ప్రారంభించారు.ఉదయం 9 గంటల నుండి మధ్యాహ్నం 1 గంట వరకు నిర్వహించిన ఈ శిబిరంలో మొత్తం 153 మందికి కంటి పరీక్షలు నిర్వహించారు. వారిలో 32 మందిని శస్త్ర చికిత్సలకు ఎంపిక చేసినట్లు నిర్వాహకులు తెలిపారు. ఎంపికైన వారిని ఆసుపత్రికి ప్రత్యేక వాహనం ద్వారా తరలించి ఉచిత శస్త్రచికిత్సలు నిర్వహించనున్నట్లు వెల్లడించారు.శిబిరంలో రోగులకు కంటి పరీక్షలు నిర్వహించి అవసరమైన వారికి ఉచితంగా మందులు పంపిణీ చేశారు. మారుమూల గ్రామాల్లో కూడా ఇలాంటి వైద్య శిబిరాలను మరింతగా నిర్వహించి ప్రజలకు సేవలు అందిస్తామని ఫౌండేషన్ ప్రతినిధులు తెలిపారు.ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ మహేందర్ రెడ్డి, ఎర్రాపూర్ సర్పంచ్ రచన హరీష్, ప్రతిమ మార్కెటింగ్ ప్రతినిధి అలీ, ఫౌండేషన్ సభ్యులు విజయ, శ్రీకాంత్, దొరసాని, పాల్గొన్నా రు.

## పారిశుద్ధ్య కార్మికులను సన్మానించిన సర్పంచ్



**ప్రజాపక్షం/గొల్లపల్లి :** ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యక్రమంలో భాగంగా ఆదివారం జగిత్యాల జిల్లా గొల్లపల్లి మండలంలోని లక్ష్మీ పూర్ గ్రామపంచాయతీ కార్యాలయంలో పారిశుద్ధ్య కార్మికులను ఘనంగా సన్మానించారు.గ్రామాన్ని పరిశుభ్రంగా ఉంచడంలో కీలకపాత్ర పోషిస్తున్న కార్మికుల సేవలను గుర్తిస్తూ ఈ కార్యక్రమం నిర్వహించారు.అనంతరం పి పి ఈ కిట్లు అందజేశారు .సందర్భంగా సర్పంచ్ కాసం రాజశేఖర్ మాట్లాడుతూ గ్రామ పరిశుభ్రత కోసం ప్రతినిత్యం పోరాడుతూ ఆరోగ్యాన్ని కూడా లెక్కచేయకుండా కార్మికులు మన కొరకు పరిసరాలను శుభ్రపరుస్తున్నారని అన్నారు.వారి ఆరోగ్య కోసం భద్రతను కాపాడడం గ్రామపంచాయతీ బాధ్యత అని తెలిపారు.అవసరమైన రక్షణ సామాగ్రి అందించడానికి ఎప్పుడు సిద్ధంగా ఉంటామని తెలియజేశారు గ్రామపంచాయతీ లోని వాడలను పరిశుభ్రంగా ఉంచడంలో పారిశుద్ధ్య కార్మికులు కీలకపాత్ర పోషిస్తున్నారని గ్రామంలోని అన్ని మురికి నీటి కాలువలను శుభ్రంగా ఉండేలా చూసేది పారిశుద్ధ్య కార్మికులే నన్నారు.వీధులను ఊడ్చి మురుగు కాలువలను శుభ్రం చేస్తూ గ్రామాన్ని పరిశుభ్రంగా ఉంచేందుకు కృషి చేస్తున్నారని తెలిపారు .ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక విజయవంతం కావడంలో వారి పాత్ర ఎంతో ముఖ్యమని చెప్పారు.చెత్తను ఎక్కడపడితే అక్కడ వేయకుండా కా ర్మికులకు సహకరించడం ద్వారానే వారికి నిజమైన గౌర వం ఇవ్వగలమన్నారు.ఈ కార్యక్రమంలో సర్పంచ్ కాసం రాజశేఖర్ ,ఉప సర్పంచ్ సంగం రజిత తిరుపతి,గ్రామ కా ర్యదర్శి జీవన్ ,వార్డు సభ్యులు గ్రామ పెద్దలు పారిశుద్ధ్య కా ర్మికులు,పాల్గొన్నారు.

## ఆర్‌టిఐ కేసు విచారణకు నోటీసు

**ప్రజాపక్షం/ముత్తారం :** సమాచార హక్కు చట్టం (ఆర్టిఐ) కింద దాఖలైన కేసుకు సంబంధించి తెలంగాణ సమాచార కమిషన్ నోటీసు జారీ చేసింది.పెద్దపల్లి జిల్లా ముత్తారం మండలం ఖమ్మంపల్లి గ్రామానికి చెందిన తీర్థాల కొమురెల్లి దాఖలు చేసిన అప్పీల్‌పై విచారణను ఈ నెల 16న ఉదయం 10 గంటలకు హైదరాబాద్‌లోని సమాచార కమిషన్ కార్యాలయంలో నిర్వహించనున్నట్లు నోటీసులో పేర్కొన్నారు.ఈ కేసుకు సంబంధించి ముత్తారం మండల పరిషత్ అభివృద్ధి అధికారి కార్యాలయానికి చెందిన పబ్లిక్ ఇన్ఫర్మేషన్ ఆఫీసర్ (పీఐఓ) ఫస్ట్ అప్పీలేట్ అథారిటీ వ్యక్తిగతంగా కమిషన్ ఎదుట హాజరుకావాలని ఆదేశించారు.అలాగే సమాచారానికి సంబంధించిన చర్యల వివరాలు,అప్పీలెంట్‌కు అందించిన సమాచార ప్రతులు,సంబంధిత రికార్డులు,అఫిడవిట్‌ను సమర్పించాలని సూచించారు.అదేవిధంగా అప్పీలెంట్ అయిన తీర్థాల కొమురెల్లి కూడా విచారణకు హాజరై ఇంకా అందని సమాచారం,లేదా అందిన సమాచారంలో లోపాలపై తన వాదనలు, సంబంధిత పత్రాలతో కమిషన్ ముందు హాజరు కావాలని నోటీసులో తెలిపారు.కమిషన్ ముందు సమర్పించే పత్రాలు కేసు మెరిట్ ఆధారంగా తుది నిర్ణయం తీసుకోనున్నారు.

## గ్రామపంచాయతీ సిబ్బందికి సర్పంచ్ సన్మానం



**ప్రజాపక్షం/ముత్తారం :** తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న 99 రోజుల ప్రత్యేక కార్యాచరణ ప్రణాళికలో భాగంగా పెద్దపల్లి జిల్లా ముత్తారం మండలం మచ్చుపేట గ్రామపంచాయతీలో ఆదివారం గ్రామపంచాయతీ సిబ్బందికి సన్మాన కార్యక్రమం సర్పంచ్ చిలివేరి జ్యోతి లక్ష్మ ణ్ ఆధ్వర్యంలో నిర్వహించారు.ఈ కార్యక్రమంలో గ్రామ అభివృద్ధి, పరిశుభ్రత కార్యక్రమాల్లో విశేషంగా పనిచేస్తున్న సిబ్బందిని అభినందించారు.ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ గ్రామ అభివృద్ధి కోసం గ్రామపంచాయతీ సిబ్బంది చేస్తున్న సేవలు ప్రశంసనీయమని తెలిపారు. ప్రభుత్వ పథకాలు, పారిశుధ్య కార్యక్రమాలు ప్రజలకు చేరవేయడంలో వారి కృషి కీలకమని పేర్కొన్నారు. గ్రామాన్ని పరిశుభ్రంగా, అభివృద్ధి దిశగా తీసుకెళ్లడంలో సిబ్బంది మరింత చురుకుగా పనిచేయాలని సూచించారు.ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి లక్ష్మ ణ్ బాబు,వార్డు సభ్యులు కళావేనా దేవరాజు,బంధరపు సాగర్,దుండే జ్యోతి రాణి,మదాసి వనజ,తదితరులు పాల్గొన్నారు.

## పారిశుద్ధ్యంపై ప్రత్యేక దృష్టి

### సర్పంచ్ బియ్యాని శివకుమార్



**ప్రజాపక్షం/ముత్తారం :** పెద్దపల్లి జిల్లా ముత్తారం మండలంలోని మైదం బండ గ్రామంలో పారిశుద్ధ్య నిర్వహణపై సర్పంచి బియ్యాని శివకుమార్ ప్రత్యేక దృష్టి సారిస్తున్నారు.మైదంబండ గ్రామంలోని పలు వీధుల్లో సర్పంచ్ శివకుమార్,ఉప సర్పంచ్ పిట్టల రామస్వామి గ్రామపంచాయతీ సిబ్బందితో డ్రైనేజీ కాలువల పూడికతీత పనులు చేపట్టారు.ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ సురక్షిత తాగునీటి సరఫరా, పారిశుద్ధ్య నిర్వహణపై ప్రత్యేక దృష్టి పెట్టడం జరుగుతుందన్నారు. గ్రామాల్లో ప్రత్యేక డ్రైవ్ చేపట్టి డ్రైనేజీల్లో సిల్ట్, ఖాళీ స్థలాల్లో పేరుకుపోయిన చెత్తను పూర్తిస్థాయిలో తొలగించడం జరుగుతుందన్నారు. అలాగే గ్రామంలోని ప్రజలందరూ తమ ఇండ్ల ముందు చెత్త వేయకుండా చెత్తను ఒకచోట నిల్వ చేసినట్లయితే గ్రామపంచాయతీ సిబ్బంది వారు వచ్చి చెత్తను సేకరించడం జరుగుతుందన్నారు.

## ఉచిత వైద్య శిబిరానికి విశేష స్పందన

**ప్రజాపక్షం/ముత్తారం :** పెద్దపల్లి జిల్లా ముత్తారం మండలం అడవి శ్రీరాంపూర్ గ్రామంలో సర్పంచ్ అన్నపూర్ణ ఉపేందర్ ఆధ్వర్యంలో ఆదివారం కరీంనగర్ కియా హాస్పిటల్ డాక్టర్ కీర్తన డా రాజేంద్రప్రసాద్, రవీంద్రచారి వారిచే ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు.ఈ వైద్య శిబిరంలో సుమారుగా అయిదు వందల పైచిలుకు ప్రజలకు రక్త, ఈసీజీ, ఆర్థోపెడిక్, పరీక్షలు నిర్వహించి వారికీ ఉచితంగా మందులు పంపిణీ చేశారు.కొంతమంది ప్రజలకు వారి అనారోగ్య సమస్యలకు తగు సూచనలు చేయడం జరిగింది.ఈ ఉచిత వైద్య శిబిరం నిర్వహించిన సర్పంచ్ అన్నపూర్ణ ఉపేందర్, కియా హాస్పిటల్ డాక్టర్లకు గ్రామస్తులు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ బొంతల అన్నపూర్ణ ఉపేందర్,ఉప సర్పంచ్ హరిత తిరుపతి,కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు దొడ్డ బాలాజీ, వార్డు సభ్యులు పాల్గొన్నారు.

## నూతన వధూవరులకు మంత్రి శ్రీధర్ బాబు ఆశీర్వాదం



**ప్రజాపక్షం/ముత్తారం :** ముత్తారం మండల కేంద్రానికి చెందిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు సూదాడి అనితసంపత్ రావు కుమారుడు వెంకటేశ్వర్ రావు మండల కేంద్రానికి చెందిన దేవర్నేని పద్మ లింగారావు కూతురు శివాని తో వివాహ వేడుకలు ఆదివారం శ్రీ వెంకటలక్ష్మి గార్డెన్ లో జరిపించగా ఈ వివాహానికి ఐటీ శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించారు.వారి వెంట జిల్లా కాంగ్రెస్ ఉపాధ్యక్షులు,మాజీ జెడ్పిటిసి సభ్యులు చొప్పరి సదానందం, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు దొడ్డ బాలాజీ, సర్పంచుల ఫోరం మండల అధ్యక్షుడు బియ్యని శివకుమార్, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ మద్దెల రాజయ్య, ఏఎంసి డైరెక్టర్ బుచ్చం రావు, తో పాటు వివిధ గ్రామాల సర్పంచులు పాల్గొన్నారు.

## పంచాయతీ కార్మికుల సేవలు వెలకట్టలేము



**ప్రజాపక్షం/మల్లాపూర్ :** గ్రామాల అభివృద్ధికి గ్రామపంచాయతీ కార్మికులు చేస్తున్న సేవలను వెలకట్టలేమని ఆయా గ్రామాల సర్పంచులు అన్నారు.ఈ సందర్భంగా ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక లో భాగంగా గ్రామ పంచాయతీ సిబ్బందిని మల్టీపర్పస్ సిబ్బందిని శాలువాలతో ఘనంగా సన్మానించి వారి సేవలను కొనియాడారు.ఈ కార్యక్రమాల్లో ఆయా గ్రామాల సర్పంచులు ఉప సర్పంచ్లు పాలకవర్గ సభ్యులు ప్రజాప్రతినిధులు,తదితరులు ఉన్నారు.

# పారిశుద్ధ్య కార్మికులకు హెల్త్ చెకప్

**ప్రజాపక్షం / సారంగాపూర్ :** జగిత్యాల జిల్లా సారంగాపూర్ మండలం పెంబట్ల గ్రామంలో తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల యాక్షన్ ప్లాన్ లో భాగంగా ఆదివారం గ్రామంలో ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహించారు. గ్రామ సర్పంచ్ కొల పాక రాధ రాజు ఆధ్వర్యంలో పారిశుధ్య కార్మికుల సంక్షేమం గ్రామ అభివృద్ధిపై ప్రత్యేక దృష్టి సారించారు. అనంతరం సర్పంచ్ రాధ రాజు మాట్లాడుతూ గ్రామం పరిశుభ్రంగా ఆరోగ్యంగా ఉండటంలో పారిశుధ్య కార్మికుల శ్రమ వెలకట్టలేనిదని కొనియాడుతూ, మేము కోరుకున్న ఆదర్శ గ్రామ పంచాయితీ దిశగా అడుగులు వేయడంలో కార్మికులది కీలకపాత్ర అని పేర్కొన్నారు. ఈ సందర్భంగా పారిశుధ్య కార్మికులకు హెల్త్ చెకప్ నిర్వహించి వారిని ఘనంగా సత్కరించారు. గ్రామంలో ప్రతి ఇల్లు ప్రతి వీధి అద్దంలా మెరవాలని సర్పంచ్ ఆకాంక్ష అని, పరిశుభ్రత అనేది కేవలం కార్మికుల భాధ్యత మాత్రమే కాదు, ప్రతి గ్రామస్థుడి భాధ్యత అని, ప్రతి ఒక్కరు ఇందులో భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. 99 రోజుల ప్రణాళికలో భాగంగా అభివృద్ధి పనులను వేగవంతం చేస్తామని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ మైదం ప్రభాకర్, పంచాయతీ కార్యదర్శి తిరుపతి, వార్డు సభ్యులు తోట లక్ష్మ ణ్, ముద్దం చిరంజీవి, బొడ్డుపల్లి రాజేష్, తోట మల్లయ్య, దొంగ జ్యోతి రాజేందర్ రెడ్డి, తేలు విజయ లింగారెడ్డి, ఏఎన్ఎం జి. నిర్మల, పంచాయితీ సిబ్బంది, మాజీ ప్రజా ప్రతినిధులు, అంగన్వాడీలు, ఆశా వర్కర్లు, కారోబార్ తదితరులు పాల్గొన్నారు.

# నేటి నుంచి శ్రీ రామలింగేశ్వర స్వామి జాతర ఉత్సవాలు

### ఆరు రోజులపాటు ఉత్సవాలు
### ఆలయ కమిటీ ఆధ్వర్యంలో ఏర్పాట్లు పూర్తి



**ప్రజాపక్షం/గొల్లపల్లి :** తెలుగు సంవత్సరాది ఉగాదిని పురస్కరించుకొని జగిత్యాల జిల్లా గొల్లపల్లి మండలంలోని చిల్వా కోడూర్ గ్రామంలో గల శ్రీ రామలింగేశ్వర స్వామి ఆలయంలో నేటి నుంచి జరుగు జాతర ఉత్సవాలు అత్యంత వైభవంగా భక్తి శ్రద్ధలతో ఘనంగా ప్రారంభమయ్యాయి.ఈనెల 16 సోమవారం నుండి 21 శనివారం వరకు ఆరు రోజులపాటు జరుగు జాతర ఉత్సవాలను ఘనంగా నిర్వహించేందుకు ఆలయ కమిటీ ఆధ్వర్యంలో అన్ని ఏర్పాట్లు పూర్తి చేశారు . మొదటి రోజైన సోమవారం పుణ్యాహవచనం, అంకురార్పణ,శ్రీ స్వామి వారి కళ్యాణం,మంగళవారం అష్ట బలి , స్థాలీపాకము బుధవారము నాగవెల్లి , గురువారం ఉగాది పర్వదినం సందర్భంగా,స్వామివారికి అభిషేకాలు,విశేష అలంకరణలు,తులసి పూజలు చేస్తారు. సాయంత్రం ఐదు గంటలకు నూతన సంవత్సర పంచాంగ శ్రవణం , స్వామివారి సేవ ,ఉగాది పచ్చడి పంపిణీతో ఉత్సవాలు అంగరంగ వైభవంగా నిర్వహిస్తారు . శుక్రవారం మధ్యాహ్నం మూడు గంటలకు స్వామివారి రథోత్సవము శనివారము జాతర ఉత్సవం ముగింపు సందర్భంగా ఉదయం 9 గంటలకు ఎడ్ల బండ్ల పోటీలు నిర్వహించబడును . మధ్యాహ్నం అన్నదానం కార్యక్రమం ,ఆలయం చుట్టూ ఎడ్ల బండ్లు తిరుగుట ,ఎడ్ల బండ్ల పోటీలో గెలుపొందిన వారికి బహుమతుల ప్రధానం మొదటి బహుమతి రూ.21016,రెండవ బహుమతి రూ.11016,మూడవ బహుమతి రూ.5016 దాతలు అందజేయగలరని ఆలయ కమిటీ నిర్వాహకులు పేర్కొన్నారు.ఈ సందర్భంగా మండలంలోని భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని స్వామి వారి కృపకు పాత్రులు కాగలరని ఆలయ కమిటీ అధ్యక్షులు దాసరి తిరుపతి గౌడ్,ఉపాధ్యక్షులు సింగారపు కొమురయ్య తెలిపారు.

# అన్నిగ్రామాల అభివృద్ధికి కృషి చేయడమే ప్రజాప్రభుత్వ లక్ష్యం

### మండల పంచాయితి అధికారి జోగంరాజు

**ప్రజాపక్షం/ఎల్లారెడ్డిపేట:**మండలంలోని ప్రగతిప్రణాళిక విజయవంతం చేశామని ఎల్లారెడ్డిపేట మండల పంచాయితీ అధికారి జోగం రాజు మీడియా ప్రకటన విడుదల చేశారు.ఆదివారం ఆయన మాట్లాడుతూ ప్రజాప్రభుత్వం ఏర్పాటు చేసిన 99 రోజుల ప్రణాళికలో భాగంగా గ్రామ వార్డుల సమస్యలలో భాగంగా సర్పంచ్నుండి కార్యదర్శుల నుండి ఎమ్మెల్యే,ఎంపీల వరకు రేవంత్‌రెడ్డి ప్రభుత్వం భాగస్వాములను చేసిందన్నారు.పల్లెలు,పట్టణాలు సస్యశ్యామలంగా ఉండాలని ప్రభుత్వం కృషి చేసిందన్నారు.ఇంక ఏమైన సమస్యలుంటే తమదృష్టికి తీసకురావాలని అన్నారు.మండల పరిధిలోని 39 పాఠశాలలు,45 అంగన్వాడి,ఆరుమార్కెట్లు,నాలుగు సంక్షేమ హాస్టళ్లు,14 బస్సు ప్రాంగణాలు,ఐదు ప్రాథమిక ఆరోగ్యకేంద్రాలు,పదకొండు పశువైద్య కేంద్రాలు,కమ్యూనిటీ వేధికలు,రైతువేధికలు ఉన్నాయని వాటిని తమదృష్టికి తీసుకువచ్చిన వారికి వెనువెంటనే స్పందించామని ఆయన మాట్లాడారు.మండలంలోని అన్నిగ్రామాల అభివృద్ధికి కృషి చేయడమే ప్రజాప్రభుత్వం లక్ష్యమన్నారు.

# వైభవంగా ధ్వజస్తంభ ప్రతిష్ట మహోత్సవం



**ప్రజాపక్షం/గంగాధర:**గంగాధర మండలంలోని చెర్లపల్లి(ఆర్) గ్రామంలో శ్రీసీతారామాంజనేయ స్వామి ఆలయంలో ఆదివారం అంగరంగ వైభవంగా ధ్వజస్తంభం ప్రతిష్ట మహోత్సవం నిర్వహించారు. ఆలయ అర్చకులు నాగరాజు సంపతాచార్యులు పర్యవేక్షణలో ధ్వజస్తంభం దాత పూదరి గంగన్న రమ్య దంపతులు నూతనంగా తయారు చేయించిన ధ్వజస్తంభాన్ని వేద మంత్రోచ్చారణలతో ప్రత్యేక పూజల అనంతరం ప్రతిష్టాపించారు. స్వామివారిని అభిషేకించి హోమం కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమానికి భక్తులు పెద్ద సంఖ్యలో ద్వజస్తంభ ప్రతిష్టాపనలో పాల్గొన్నారు. వచ్చిన భక్తులకు ఆలయ నిర్వాహకులు తీర్థప్రసాదాలు అందజేశారు. ఈ కా ర్యక్రమంలో సర్పంచ్ ఎట్టెపు కనుకయ్య, ఉప సర్పంచ్ నేరెళ్ల అయిలయ్య, ఆలయ కమిటీ గౌరవ అధ్యక్షుడు జవ్వాజి రా జయ్య, కాంగ్రెస్ నాయకులు బూరుగు గంగన్న, భక్తులు, తదితరులున్నారు.

## వార్డు కౌన్సిలర్ గుడికందుల అజయ్‌కు సన్మానం

**ప్రజాపక్షం/మెట్‌పల్లి :** బాలకిషన్ నగర్ కాలనీ సొసైటీ ఆధ్వర్యంలో మున్సిపల్ ఎన్నికల్లో 13వ వార్డు నుండి నూతనంగా ఎన్నికైన వార్డు కౌన్సిలర్ గుడికందుల అజయ్ ను. ఘనంగా సన్మానించారు.ఈ సందర్భంగా కౌన్సిలర్ గుడికందుల అజయ్ మాట్లాడుతూ బాలకిషన్ నగర్ కాలనీలో అనేక సమస్యలు ఉన్నాయని, వాటిని ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లి త్వరలోనే పరిష్కారం చేయిస్తానని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో సొసైటీ అధ్యక్షులు తోట ప్రవీణ్, ఉపాధ్యక్షులు సాంబారి శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శి చందనగిరి రమేష్, క్యాషియర్ యాదగిరి,మర్రి మహేష్,కమఠం భరత్, చెని రమేష్, సొప్పరి శ్రీనివాస్, ఆరే గణేష్, కలిగోట శ్రీకాంత్, గుడ్ల కిషన్, గుజ్జేటి రాజారాం,తోపారపు గంగాధర్, సురేష్, గుడ్ల శంకర్,కోల శ్రీనివాస్,దువ్వ శేఖర్, మైలారపు గోపి, ఖమ్మం నాగరాజ్ ,తదితర కార్యవర్గ సభ్యులు పాల్గొన్నారు.

## మృతిని కుటుంబానికి ఆర్థిక సాయం

### హెల్పింగ హాండ్స్ మిత్ర మండలి సహకారం

**ప్రజాపక్షం/వీర్నపల్లి:**మండల కేంద్రంలోని ఎర్రగడ్డ తండాకు చెందిన బానోతు తిరుపతి ఇటీవల వేములవాడలో జరిగిన రోడ్డు ప్రమాదంలో అకాల మరణం చేందారు. స్నేనిహితుని కుటుంబానికి అండగా మేమున్నామంటూ ముందుకు వచ్చి హెల్పింగ్ హాండ్స్ మిత్ర మండలి ద్వారా సేకరించిన లక్షముప్పైతొమ్మిది వేల రూపాయాల నగదును ఎస్బిఐ బ్యాంకులో మృతిని కూతురు పేరిట ఫిక్స్డ డిపాజిట్ రూపంలో జమచేసి, దానితో పాటు మృతిని భార్య పేరిట ఇరవై నాలుగు లక్షల రుపాయల టర్మ్ ఇన్సురెన్స్ చేయించి ధృవ పత్రాలను ఆదివారం కుటుంబ సభ్యులకు అందజేశారు. ఈ సందర్భంగా గ్రూపు సభ్యులు మాట్లాడుతూ స్నేహానికి మించిన బంధం మరొకటి లేదని అందరితో మమేకమై కలివిడిగా ఉండే ఆప్త మిత్రుడు దూరమవ్వడం చాలా బాధకరమని, భౌతికంగా మా మధ్య లేకపోయిన అతని జ్ఞాపకాలు చెరగని స్మృతులుగా మా మధ్య మెదులుతూనే ఉంటాయన్నారు. భవిష్యత్తులో తమ మిత్రుడి కుటుంబానికి తమవంతుగా పూర్తి సహాయ సహకారాలు అందిస్తామని పేర్కోన్నారు. హెల్పింగ్ హ్యాండ్స్ గ్రూప్ ద్వారా ఆర్థిక సహాయం అందించిన ప్రతి మిత్రునికి ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో గుగులోత్ తిరుపతి నాయక్, లకావత్ శర్మన్ నాయక్, గుగులోత్ సురేష్ నాయక్, బానోత్ మదన్ నాయక్, లకావత్ ప్రకాష్, గుగులోత్ మహేందర్, మాలోత్ మోహన్ నాయక్, తిరుపతి నాయక్, భూక్య భూపతి, మహేందర్, మాతృశ్రీ హాస్పిటల్ నవీన్, మాలోత్ గంగాధర్, అజ్మీర గంగాధర్‌లు పాల్గొన్నారు.

## నూతన కార్యవర్గం ఎన్నిక



**ప్రజాపక్షం / సారంగాపూర్ :** జగిత్యాల జిల్లా సారంగాపూర్ మండలంలోని రేచపల్లి గ్రామంలో ఆదివారం మహేంద్ర(మేదరి) సంఘ నూతన కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. గౌరవ అధ్యక్షుడిగా బొమ్మాడి లచ్చన్న, అధ్యక్షుడిగా చందా సంతోష్, ప్రధాన కార్యదర్శిగా నాగూరి రమేష్‌లను ఎన్నుకున్నట్లు అధ్యక్షుడు సంతోష్ తెలిపారు. సంఘ అభివృద్ధికి కృషి చేస్తామని సభ్యులు పేర్కొన్నారు.

## ఇంట్లో నుంచి వెళ్లిన వ్యక్తి శవమై తేలాడు

**ప్రజాపక్షం/గొల్లపల్లి :** ఇంట్లో నుంచి వెళ్లిన వ్యక్తి గోదావరి నదిలో శవమై తేలిన ఘటన ఆదివారం గొల్లపల్లి మండలంలో వెలుగు చూసింది.ఎస్సై తెలిపిన వివరాల ప్రకారం జగిత్యాల జిల్లా గొల్లపల్లి మండలంలోని చిల్వాకోడూర్ గ్రామానికి చెందిన కాంపల్లి రాము (26) ఇంట్లో మనస్పర్థల కారణంగా ఈనెల 13 శుక్రవారం రోజున ఉదయం దాదాపు 11 గంటల మధ్యన ఎవరికి చెప్పకుండా ఇంట్లో నుండి వెళ్లిపోయాడు.ఇంట్లో నుండి వెళ్లిన వ్యక్తి ఇంటికి తిరిగి రాకపోవడంతో కుటుంబ సభ్యులు రాము కోసం వెతుకుతుండగా ఆదివారం ఉదయం కోటిలింగాల గోదావరి నదిలో శవమై కనిపించాడు.మృతుడి తమ్ముడు కాంపల్లి లక్ష్మ ణ్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు గొల్లపల్లి ఎస్సై కృష్ణ సాగర్ రెడ్డి కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

## పారిశుద్ధ్య కార్మికులకు సన్మానం

**ప్రజాపక్షం/రామడుగు:** తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా పదవరోజు మండలంలోని పందికుంటపల్లి గ్రామపంచాయతీ పారిశుద్ధ్య కార్మికులను సర్పంచ్ దయ్యాల లత వీరమల్లు ఘనంగా సన్మానించారు. అనంతరం పంచాయతీ సిబ్బందికి బట్టలు సేఫ్టీకిట్స్ అందజేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గ్రామ అభివృద్ధిలో పారిశుద్ధ్య కార్మికుల సేవలు వెలకట్టలేనివని పేర్కొన్నారు. గ్రామాన్ని అందంగా ముస్తాబు చేయడంలో పరిశుద్ధ కార్మికులు ముందుండాలని ప్రజల ఆకాంక్ష అవసరాలకు అనుగుణంగా సిబ్బంది మెలగాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ వార్డ్ నెంబర్లు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## ప్రొఫెసర్ ఎస్.లింగమూర్తి మృతి విద్యారంగానికి తీరని లోటు

**ప్రజాపక్షం/కరీంనగర్:** ప్రముఖ ఆర్థికవేత్త, కాకతీయ విశ్వవిద్యాలయం మాజీ ఉపకులపతి ప్రొఫసర్ లింగమూర్తి ఆకస్మిక మరణం ఆర్థిక శాస్త్రనికి, యూనివర్సిటీ విద్యారంగానికి తీరని లోటని తెలంగాణ ఎకనామిక్స్ ఫోరం అధ్యక్షుడు నేదునూరి కనుకయ్య ఒక ప్రకటనలో తెలిపారు. కాకతీయ విశ్వవిద్యాలయ వీసీగా పని చేసిన లింగమూర్తి అనారోగ్య కారణాలతో శనివారం వరంగల్ లో మృతి చెందారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సంతాప సభలో కనుకయ్య మాట్లాడుతూ, కాకతీయ విశ్వవిద్యాలయంలో నూతన కోర్సులు ప్రవేశపెట్టి, యూనివర్సిటీ విద్యను గ్రామీణ పేద బడుగు బలహీన వర్గాల వారికి అందుబాటులోకి తేవడానికి ఆయన అమలు చేసిన సంస్కరణలు వెలకట్టలేనివన్నారు. ప్రవేశపెట్టిన విద్యావేత్త ప్రొఫసర్ లింగమూర్తి మరణం ఉన్నత విద్యారంగానికి తీరని లోటని, వారి ఆశయాల సాధన కొరకు కృషి చేయడమే నిజమైన నివాళి అని నేదునూరి కనకయ్య ఆ ప్రకటనలో పేర్కొన్నారు. ఈ స మావేశంలో డాక్టర్ మనోహరచారి, డాక్టర్ టివి స్వామి, పరుశరాంరెడ్డి, వీరాస్వామి, బైరీ సుధాకర్, తిరుమల్ పాల్గొని శ్రద్ధాంజలి ఘటించారు.

## మహిళా కాంగ్రెస్ రాష్ట్ర అధ్యక్షురాలిని కలిసిన జగిత్యాల నాయకురాళ్లు



**ప్రజాపక్షం/జగిత్యాల :** తెలంగాణ రాష్ట్ర మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలుగా ఎర్రబెల్లి స్వర్ణ నియమితులయ్యారు. ఈ సందర్భంగా జగిత్యాల మున్సిపల్ మాజీ చైర్ పర్సన్లు తాటిపర్తి విజయ లక్ష్మి, అడువాల జ్యోతిలు హైదరాబాద్‌లోని గాంధీ భవన్‌లో స్వర్ణను మర్యాద పూర్వకంగా కలిసి పుష్ప గుచ్ఛాలు అందించి శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం వారు మాట్లాడుతూ నూతన అధ్యక్షురాలు ఆదేశాల మేరకు జగిత్యాల జిల్లాలో మహిళా కాంగ్రెస్ బలోపేతానికి తమ వంతుగా కృషి చేస్తామని పేర్కొన్నారు.

## సానిటేషన్ సిబ్బందికి సేఫ్టీ కిట్ల పంపిణీ



**ప్రజాపక్షం/మెట్‌పల్లి:** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన 99 రోజుల ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా ఈరోజు మున్సిపల్ పరిధిలో పనిచేస్తున్న సానిటేషన్ సిబ్బందికి వారి ఆరోగ్య భద్రత దృష్ట్యా సేఫ్టీ కిట్లు, సేఫ్టీ ఎక్విప్‌మెంట్‌లు మరియు పీపీఈ కిట్లు పంపిణీ చేయడం జరిగింది. ఈ కిట్లను మున్సిపల్ చైర్మన్ మైలారపు లింబాద్రి సానిటేషన్ సిబ్బందికి అందజేశారు.ఈ సందర్భంగా చైర్మన్ మాట్లాడుతూ సానిటేషన్. సఫాయి కార్మికులు ప్రజల ఆరోగ్య పరిరక్షణలో అత్యంత కీలక పాత్ర పోషిస్తున్నారని తెలిపారు. వారి ఆరోగ్యం మరియు భద్రతను దృష్టిలో ఉంచుకుని మున్సిపాలిటీ తరపున సేఫ్టీ కిట్లు. పీపీఈ కిట్లు అందజేస్తున్నామని పేర్కొన్నారు. అలాగే డ్రైనేజ్ సమస్యలను పరిష్కరించే సమయంలో సిబ్బంది పరికరాలను ఎలా వినియోగించాలి, ఎలాంటి రక్షణ చర్యలు పాటించాలి అనే విషయాలపై వారికి అవగాహన కల్పించామని తెలిపారు.మున్సిపాలిటీ అందిస్తున్న పరికరాలను సిబ్బంది జాగ్రత్తగా భద్రపరుచుకుని అవసరమైన సమయంలో వినియోగించుకోవాలని సూచించారు.ఈ కార్యక్రమంలో వైస్ చైర్మన్ ఓంకారి నవీన్, సానిటరీ ఇన్‌స్పెక్టర్ రాజ్ కుమార్, ఎన్విరాన్‌మెంట్ ఇంజనీర్ విష్ణు, ముజీ బ్,నరేష్,నిజాం,పారిశుద్ధ్య సిబ్బంది,తదితరులు పాల్గొన్నారు.

## నిరుపేద వధువు వివాహానికి ఆర్థిక సహాయం



**ప్రజాపక్షం/పెద్దపల్లి రూరల్:** ఆదివారం రోజున లయన్స్ క్లబ్ అఫ్ పెద్దపల్లి ఆధ్వర్యంలో పెద్దపల్లి మండలం మూలసాల గ్రామానికి చెందిన నిరుపేద అమ్మాయి పులిపాక ప్రియాంక వివాహానికి రూ: 30,000/ రూపాయల ఆర్థిక సహాయం అందించిన లయన్స్ క్లబ్ ఆఫ్ పెద్దపల్లి సభ్యులు తెలిపారులయన్స్ క్లబ్ అఫ్ పెద్దపల్లి ప్రెసిడెంట్ లయన్ బోడకుంట రాంకిషన్ మాట్లాడుతూ క్లబ్ ఆధ్వర్యంలో క్లబ్ వైస్ ప్రెసిడెంట్ లయన్ జక్కుల సాయిలు మరియు పాస్ట్ ప్రెసిడెంట్ లయన్ వేల్పుల రమేశ్ మరియు భాకం అనుదీప్ ల సహకారంతో పెద్దపల్లి దస్తావేజు లేఖరుల సంఘం సభ్యులు, లయన్స్ క్లబ్ ఆఫ్ పెద్దపల్లి సభ్యులలోని దాతల నుండి స్వీకరించి మూలసాల గ్రామానికి చెందిన పులిపాక ప్రియాంక వివాహానికి మొత్తం 30,000/ రూపాయలను అందించడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ అఫ్ పెద్దపల్లి ప్రెసిడెంట్ లయన్ బోడకుంట రాంకిషన్, పెద్దపల్లి దస్తావేజు లేఖరుల సంక్షేమ సంఘం ప్రెసిడెంట్ లయన్ జక్కుల సాయిలు, సెక్రెటరి లయన్ వేల్పుల రమేశ్, సీనియర్ సభ్యులు ఇఫ్తేఖార్ అహ్మద్, బాకం అనుదీప్, కళ్లేపల్లి వినోద్, బత్తుల హరీష్, లియో ప్రెసిడెంట్ లక్కం రమాకాంత్, ములుకుంట్ల రాజేష్, దాసరి ప్రదీప్, తదితరులు పాల్గొన్నారు.

## చలివేంద్రాలు ప్రారంభించిన విహెచ్ఆర్ ఫౌండేషన్

### నియోజకవర్గ పరిధిలో చలివేంద్రాలు ప్రారంభించిన వ్యాల్ల హరీష్ రెడ్డి



**ప్రజాపక్షం/పెద్దపల్లి:** గోదావరిఖని ప్రధాన చౌరస్తాలో వి.హెచ్.ఆర్ ఫౌండేషన్ ద్వారా వేసవి కాలాన్ని దృష్టిలో పెట్టుకొని ప్రజలు వాహనదారులకు దాహార్తి తీర్చేందుకు చల్లటి త్రాగునీరు అందించాలనే ఉద్దేశంతో నియోజకవర్గ పరిధిలో ఆదివారం బి పవర్ హౌస్, గోదావరిఖని ప్రధాన చౌరస్తా అలాగే ఎనిమిదవ కాలనీలో చలివేంద్రాలు ప్రారంభించామని బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు విహెచ్ ఆర్ ఫౌండేషన్ వ్యవస్థాపకులు వ్యాల్ల హరీష్ రెడ్డి తెలిపారు బాటసారుల,వాహనదారులు వృద్ధులు చల్లని త్రాగునీటిని సద్వినియోగం చేసుకోవాలని హరీష్ రెడ్డి కోరారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ అధికార ప్రతినిధి జాహిద్ పాషా, యువజన విభాగ అధికార ప్రతినిధి బూరుగు వంశీకృష్ణ, బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు కడమల్ల శ్రీహరి, రోడ్డ సంపత్, ఎమ్మార్పీఎస్ ముఖ్య నాయకులు కన్నూరి ధర్మేందర్, పల్లె బాపు, కాసిపేట సదానందం, వడ్లూరి శ్రీను, మార్పల్లి శ్రీను, బి ఆర్ ఎస్ పార్టీ యువ నాయకులు పోయిల రవి, అనిల్, ప్రవీణ్ ,తదితరులు పాల్గొన్నారు.

## నూతన వధూవరులను ఆశీర్వదించిన సొంటిరెడ్డి



నెక్కొండ పట్టణంలోని వాసవి ఫంక్షన్ హాల్‌లో నిర్వహించిన హర్షిణి మహేష్‌ల వివాహ వేడుకకు పలువురు ప్రజా ప్రతినిధులు, నాయకులు హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు. నెక్కొండ పట్టణానికి చెందిన కొడారి చిన్న ఐలయ్య, నాగమణి దంపతుల పుత్రిక హర్షినిన వివాహం మహేష్‌తో ఘనంగా జరిగింది. ఈ సందర్భంగా టిపిసిసి సభ్యుడు సొంటిరెడ్డి రంజిత్‌రెడ్డి, నెక్కొండ మార్కెట్ చైర్మన్ రావుల హరీష్‌రెడ్డి, నెక్కొండ మేజర్ గ్రామ సర్పంచ్ పెండ్యాల హరిప్రసాద్‌లు హాజరై వధూవరులకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి కుసుమ చెన్నకేశవులు, చల్లా శ్రీపాల్‌రెడ్డి, మాజీ పిఏసిఎల్ చైర్మన్ కొమ్మారెడ్డి రవీందర్ రెడిఊ్డ, మార్కెట్ డైరెక్టర్ రావుల్ మహిపాల్‌రెడ్డి, మైనార్టీ నాయకుడు షేక్ షబ్బీర్ అలీ, చల్లా రఘోత్తం రెడ్డి, రావుల భాస్కర్ రెడ్డి, సోషల్ మీడియా కన్వీనర్ రావుల తిరుపతి రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## పారిశుద్ధ్య సిబ్బందికి వైద్య శిబిరం



**ప్రజాపక్షం/రాయికల్ :** పారిశుద్ధ్య కార్మికులు పట్టణ స్వచ్ఛత కోసం నిరంతరం శ్రమిస్తున్నారని మున్సిపల్ ఛైర్మన్ కట్కం రవీందర్ అన్నారు.తెలంగాణ ప్రభుత్వం చేపట్టిన ప్రజాపాలన–ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణ లో భాగంగా ఆదివారం రాయికల్ పట్టణంలో గాంధీ చౌక్ ప్రాంతంలో రోడ్లు శుభ్రపరచి ప్లాస్టిక్ నివారణ పై అవగాహన కల్పించారు. అనంతరం మున్సిపల్ కార్యాలయంలో పారిశుద్ధ్య కార్మికులకు వ్యక్తిగత రక్షణ పరికరాలు పంపిణీ చేసి,ఏర్పాటు చేసిన వైద్య శిబిరంలో షుగర్, బీపీ పరీక్షలు నిర్వహించి మందులు పంపిణీ చేశారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ పట్టణాన్ని పరిశుభ్రంగా ఉంచడంలో కీలక పాత్ర పోషిస్తున్న పారిశుద్ధ్య సిబ్బందికి ఏర్పాటు చేసిన వైద్య శిబిరాన్ని వినియోగం చేసుకోవాలని అన్నారు.పారిశుద్ధ్య కార్మికులు పట్టణ స్వచ్ఛత కోసం నిరంతరం శ్రమిస్తున్నారని,వారి ఆరోగ్యం,భద్రతకు ప్రాధాన్యత ఇవ్వడం ప్రతి ఒక్కరి బాధ్యత అని పేర్కొన్నారు. పని ప్రదేశంలో పారిశుద్ధ్య కార్మ్మికులకు భౌతిక గాయాలు,,ఇన్ఫెక్షన్ల బారిన పడకుండా అందించిన వ్యక్తిగత రక్షణ పరికరాలు భద్రత కల్పిస్తాయని వాటిని వినియోగించుకోవాలన్నారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ కీర్తి నాగరాజు,వైస్ చైర్మన్ తురగ సౌజన్య,కౌన్సిలర్ పురెశ్రీధర్,రాకేష్,వైద్యులు డాక్టర్ అనిల్,మేనేజర్ వెంకటి,నాయకులు తురగ శ్రీధర్,మచ్చ శేఖర్,తోపారపు సురేష్,వేముల రాము, వార్డు అధికారులు ప్రత్యూష, వైద్య సిబ్బంది సంతోష్,రమ,వరలక్ష్మి, మెప్మా సిబ్బంది,పారిశుద్ధ్య కార్మికులు,తదితరులు పాల్గొన్నారు.

## ఉగాది పండుగ క్యాలండర్ ఆవిష్కరణ

**ప్రజాపక్షం/జగిత్యాల టౌన్ :** జగిత్యాల జిల్లా కేంద్రంలోని 37వ వార్డులో కౌన్సిలర్ కొక్కు అనిత గంగాధర్ ఆధ్వర్యంలో రూపొందించిన ఉగాది పండుగ నూతన క్యాలెండర్‌ను ముత్యాల పోచమ్మ గుడి ఆవరణలో ఆవిష్కరించారు. అనంతరం గంగాధర్ మాట్లాడుతూ ఉగాది పండుగ హిందువులకు తొలి పండుగ అని ప్రతి ఓక్కరూ వేడుకలను ఘనంగా జరుపుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఆముద రాజు తదితరులు ఉన్నారు. అలాగే 22వ వార్డు కౌన్సిలర్ అరవ లక్ష్మి రాజు ఆధ్వర్యంలో ఈ నెల 18న జిల్లా కేంద్రంలో ఎడ్ల అంగడి రామాలయంలో నిర్వహించనున్న ఉగాది వేడుకల ఏర్పాట్లను పరిశీలించారు. నరేందర్ వర్మ, సుహాసినల ఆధ్వర్యంలో హనుమాన్ చాలీసా నిర్వహించడంతో పాటు వివిధ కవుల ఆధ్వర్యంలో కవి సమ్మేళనం నిర్వహించనున్నట్లు ఏసీఎస్ రాజు పేర్కొన్నారు. భక్తులు అధిక సంఖ్యలో మాజరు కావాలని కోరారు.

## గ్రామపంచాయతీ నిధులతో బోరు మోటర్ ప్రారంభం

**ప్రజాపక్షం/ఇబ్రహీంపట్నం:** జగిత్యాల జిల్లా ఇబ్రహీంపట్నం మండలం వేములకుర్తి గ్రామంలో గ్రామ పంచాయతీ నిధులతో ఎన్ టీఆర్ విగ్రహం వద్ద ఆదివారం బోర్ వేసి మోటారు ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా సర్పంచ్ తరి రామనుజం మాట్లాడుతూ ప్రజలకు తాగునీటి ఇబ్బందులు లేకుండా గ్రామాన్ని అభివృద్ధి చేస్తామని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ బర్మా మల్లయ్య, వార్డు సభ్యులు గుండా భవ్యశ్రీ,పుప్పాల సరళ,దోనికెన రాజేశ్,బక్కి శ్రీనివాస్, చిట్యాల రాజు,సిలివేరి మహేష్, తదితరులు పాల్గొన్నారు.

## రైతుబంధు ఎప్పుడు ఇస్తారు?

### ప్రభుత్వాన్ని ప్రశ్నించిన బిజెపి నాయకులు

**ప్రజాపక్షం/ఇబ్రహీంపట్నం:** జగిత్యాల జిల్లా ఇబ్రహీంపట్నం మండలం వేములకుర్తి గ్రామంలో బీజేపీ నాయకులు ఆదివారం రైతులతో కలిసి సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ ప్రభుత్వం రైతుబంధు, రుణమాఫీ హామీలను పూర్తిగా అమలు చేయలేదని విమర్శించారు. ఎన్నికల సమయంలో ఎకరానికి 15 వేల రైతుబంధు ఇస్తామని చెప్పి ఇప్పటివరకు ఒక్కసారి మాత్రమే 5 వేలిచ్చారని పేర్కొన్నారు. వేసంగి వరి పంట సాగులో ఉన్న రైతులకు పూర్తిస్థాయిలో రుణమాఫీ, పెట్టుబడి సహాయం అందించడం లేదని అన్నారు. వెంటనే రైతుబంధు విడుదల చేసి రుణమాఫీ చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు ఎడిపెల్లి రాజరెడ్డి, గుజ్జె గంగాధర్,ఎడిపెల్లి మురళి, గుమ్మల నరేష్,అరె రమేష్,లోక సురేష్, రైతులు,తదితరులు పాల్గొన్నారు.

# మాన్యవర్ కాన్షీరాంకు భారతరత్న ప్రకటించాలి..

## అడ్వకేట్ జగన్ మోహన్



**ప్రజాపక్షం/ఖానాపూర్:** బహుజన్ సమాజ్ పార్టీ ఖానాపూర్ నియోజక వర్గం ఇంచార్జ్ జోసఫ్ గంగారం ఆధ్వర్యంలో మాన్య శ్రీ కాన్షీరాం 92వ జయంతి కడం మండల కేంద్రములో నిర్వహించడం జరిగిది.ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా నిర్మల్ జిల్లా అధ్యక్షుడు అడ్వకేట్ జగన్ మోహన్ హాజరై కాన్షీరాం చిత్ర పటానికి పూలతో నివాళి అర్పించి అయన మాట్లాడుతూ..మాన్యవర్ కాన్షీ రాం కి భారత రత్న అవార్డు వెంటనే ప్రకటించాలని డిమాండ్ చేశారు.దేశంలో బహుజనులకు రాజ్యాధికారం రుచి చూపించిన మహనీయుడు మాన్య శ్రీ కాన్షీరాం ఆశయాలను సాధనలో ప్రతి ఒక్క బీఎస్పీ నాయకుడు పని చేయాలని,ఈ భారత దేశంలో ఉన్న ఎస్సీ,ఎస్టీ,బీసీ,మత మైనారిటీలను రాజ్యాధికారం దిశగా అడుగులు వేయించి,రాజ్యాధికారం రుచి చూపించిన గొప్ప మహనీయులు మాన్యవార్ కాన్షీ రాం అని..ఎవ్వరి జనాభా ఎంతో వారికి అంత వాటా కావాలి అని చెప్పిన వ్యక్తి అణగారిన వర్గాల్లో మేము కూడా పాలకులం కాగలం' అనే ఆత్మవిశ్వాసాన్ని నింపిన మహనీయులు అని..''ఓటు మనదిరాజ్యాధికారం మనది'' అనే విషయాన్ని ప్రజల్లోకి తీసుకెళ్లారు.తన జీవితాంతం పెళ్లి చేసుకోకుండా,సొంత ఆస్తిని కూడబెట్టుకోకుండా,తన కుటుంబంతో సంబంధాలను వదులుకుని కేవలం సమాజం కోసమే బతికారు.85 శాతం ఉన్న బహుజనుల ఓట్లతో అధికారంలో వెళ్లిన అగ్రవర్ణాలు బహుజనులను బానిసలుగా చేసే కుట్రలు జరుగుతున్నాయని బెహన్ కుమారి మాయావతి నాయకత్వంలో బీఎస్పీ నాయకులు కార్యకర్తలు బహుజనులకు రాజ్యాధికారం దిశగా పని చేస్తాం అని తెలిపారు.ఈ కార్యక్రమంలో జిల్లా మహిళ ఇంచార్జ్ లక్ష్మి యాదవ్,నియోజకవర్గం ఇంచార్జ్ జోసఫ్ గంగారం,ప్రధాన కార్యదర్శి తుడిచర్ల సంజయ్,జరి త్రిషరన్,కడం సీనియర్ నాయకులు లక్ష్మణ్ కుమార్,నరసయ్య జాలిగామ,గుడికందుల నరసయ్య,దూబ్బాక రాజ్ కుమార్,కూచన్ పల్లి ఆకాష్,జాడి పవన్ కుమార్,తదితరులు పాల్గొన్నారు.

# వీర హనుమాన్ శోభాయాత్ర పోస్టర్ల ఆవిష్కరణ



**ప్రజాపక్షం / కాగజ్ నగర్:** కాగజ్ నగర్ పట్టణంలోని హనుమాన్ ఆలయంలో ఆదివారం శ్రీ వీర హనుమాన్ జన్మదిన శోభయాత్ర పోస్టర్లను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా హిందూ జాగరణ్ మంచ్ అధ్యక్షుడు శివ గౌడ్ మాట్లాడుతూ హనుమాన్ జయంతిని పురస్కరించుకుని ఈ ఏడాది శోభయాత్రను మరింత వైభవంగా నిర్వహించేందుకు ఏర్పాట్లు చేస్తున్నట్లు తెలిపారు. పట్టణ ప్రజలు, హిందూ బంధువులు పెద్ద సంఖ్యలో పాల్గొని ఈ యాత్రను విజయవంతం చేయాలని ఆయన పిలుపునిచ్చారు. శోభయాత్ర రోజున ప్రత్యేక పూజలు, భజనలు, మంగళ వాద్యాలతో పట్టణంలోని ప్రధాన వీధుల గుండా భారీ ర్యాలీ నిర్వహించనున్నట్లు శివ గౌడ్ పేర్కొన్నారు. భక్తులు కుటుంబ సమేతంగా పాల్గొనేలా ప్రణాళికలు సిద్ధం చేస్తున్నామని, యాత్ర ముగింపులో ఆలయంలో ప్రత్యేక ప్రార్థనలు ఉంటాయని వెల్లడించారు. భక్తిశ్రద్ధలతో నిర్వహించే ఈ కార్యక్రమంలో యువకులు, భక్తులు భాగస్వాములు కావాలని కోరారు. ఈ కార్యక్రమంలో హిందూ జాగరణ్ మంచ్ నాయకులు, హిందూ బంధువులు, యువకులు, భక్తులు పాల్గొన్నారు.

# బాసర ట్రిపుల్ ఐటీ ఎస్.డి.జి సమ్మిట్ క్విజ్

**ప్రజాపక్షం/బైంసా:** బైంసా మండలంలోని మహాగాం ప్రాథమిక పాఠశాల గర్వకారణం బైంసా మండలం మహాగాం ప్రాథమిక పాఠశాల విద్యార్థులు ఐఐఐటీ బాసరలో నిర్వహించిన ఎస్.డి.జి సమ్మిట్ 2026 లో జరిగిన క్విజ్ కార్యక్రమంలో ప్రతిభ కనబర్చి బహుమతి సాధించారు.ఈ కార్యక్రమంలో పాఠశాల విద్యార్థులు కె.జగదీశ్, జి.వరుణ్, టి. మైత్రి, డి.మాధవి పాల్గొని విజయం సాధించారు. వీరికి త్రిబుల్ ఐటీ వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ ఏ.గోవర్ధన్,ఓఎస్డి ,ఎజి అర్‌జియుకెటి బాసర ప్రొఫసర్ మురళి దర్శన్ చేతుల మీదుగా ప్రశంసా పత్రాలు అందజేయబడ్డాయి. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు యస్. కృష్ణ ఎస్.డి.జి టీమ్ సభ్యులు ఎస్.కె.జావిద్,రిషికేష్,మనీష్,సాయి కిరణ్, శ్రావణ్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా పాఠశాల విద్యార్థులను ఉపాధ్యాయులను, మండల విద్యాధికారి సుభాష్,కాంప్లెక్స్ ప్రా ధానోపాధ్యాయులు కనక రాజు గ్రామ సర్ప ంచ్ అప్పాల రాజ్యలక్ష్మి అమ్మ ఆదర్శ పాఠశాల చైర్మన్ రేవతి పలువురు అభినందించారు.

# కార్మికులకు ఆరోగ్యపరంగా అండగా ఉంటాం



**ప్రజాపక్షం / కాగజ్ నగర్ :** మున్సిపల్ పారిశుధ్య కార్మికుల ఆరోగ్యం, భద్రతకు మున్సిపాలిటీ అండగా ఉంటుందని డాక్టర్ కొత్తపల్లి శ్రీనివాస్ తెలిపారు. ప్రజా పాలన – ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణలో భాగంగా ఆదివారం కాగజ్ నగర్ మున్సిపాలిటీలో పారిశుధ్య కార్మికుల కోసం ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహించారు. పట్టణాన్ని శుభ్రంగా ఉంచేందుకు నిరంతరం శ్రమిస్తున్న కార్మికుల రక్షణ కోసం మున్సిపాలిటీ ఆధ్వర్యంలో పిపిఇ కిట్లు పంపిణీ చేశారు. అనంతరం కిమ్స్ హాస్పిటల్ సౌజన్యంతో ఏర్పాటు చేసిన వైద్య శిబిరాన్ని మున్సిపల్ చైర్ పర్సన్ షహీన్ సుల్తానా, వైస్ చైర్ పర్సన్ డాక్టర్ కొత్తపల్లి అనిత, కమిషనర్ బి. తిరుపతి, డాక్టర్ కొత్తపల్లి శ్రీనివాస్ ప్రారంభించారు. ఈ సందర్భంగా డాక్టర్ కొత్తపల్లి శ్రీనివాస్ మాట్లాడుతూ పారిశుధ్య కార్మికులు విధి నిర్వహణలో ఎదుర్కొనే ఆరోగ్య సమస్యలను దృష్టిలో ఉంచుకుని ప్రతి ఒక్కరూ ఆరోగ్యంపై అవగాహన కలిగి ఉండాలని అన్నారు. మున్సిపాలిటీ అందించిన పిపిఇ కిట్లు తప్పనిసరిగా ధరించి ఇన్ఫెక్షన్ల నుండి తమను తాము కాపాడుకోవాలని సూచించారు. భవిష్యత్తులో కూడా కార్మికుల సంక్షేమం కోసం మరిన్ని కార్యక్రమాలు చేపడతామని తెలిపారు. ఈ వైద్య శిబిరంలో వైస్ చైర్ పర్సన్ డాక్టర్ కొత్తపల్లి అనిత కౌన్సిలర్లు, మున్సిపల్ సిబ్బందికి వైద్య పరీక్షలు నిర్వహించి ఆరోగ్య జాగ్రత్తలు వివరించారు. ఈ కార్యక్రమంలో ఎన్విరాన్మెంటల్ ఇంజనీర్ డి. ప్రణిల్ కుమార్, శానిటరీ ఇన్ స్పెక్టర్ ఎం. శంకర్, డిఎంసి మోతిరామ్, టిఎంసి ఉషా, సిఒ రేణుక, మున్సిపల్ సిబ్బంది, డాక్టర్ శేషగిరిరావు, డాక్టర్ రమ్య పాల్గొన్నారు.

# గ్రామ పంచాయతీ సిబ్బంది సేవలు వెలకట్టలేనివి: సర్పంచ్



**ప్రజాపక్షం / రెబ్బన :** గ్రామ పంచాయతీ సిబ్బంది సేవలు వెలకట్టలేనివని రెబ్బన సర్పంచ్ దుర్గం భరద్వాజ్ అన్నారు. ఆసిఫాబాద్ జిల్లా రెబ్బన గ్రామపంచాయతీ కార్యాలయంలో ఆదివారం నిర్వహించిన కార్యక్రమంలో ఆయన పంచాయతీ సిబ్బందిని ఘనంగా సన్మానించారు. అనంతరం సర్పంచ్ మాట్లాడుతూ ఎండ వాన అని తేడా లేకుండా గ్రామాన్ని పరిశుభ్రంగా ఉంచుతూ ప్రజల ఆరోగ్యం కోసం నిరంతరం శ్రమిస్తున్న సిబ్బంది కృషిని కొనియాడారు. తమ ఆరోగ్యాన్ని సైతం లెక్కచేయకుండా విధుల్లో నిమగ్నమైన సిబ్బందికి శాలువాలు కప్పి గౌరవించడం మన బాధ్యత అని తెలిపారు. సకాలంలో జీతాలు అందకపోయినా సిబ్బంది తమ సేవలను ఎప్పుడూ ఆపలేదని ప్రశంసించారు. పంచాయతీ అభివృద్ధిలో కీలక పాత్ర పోషిస్తున్న వీరిని ప్రభుత్వం ప్రత్యేకంగా గుర్తించాలని ముఖ్యంగా సిబ్బందికి ప్రతి నెలా సకాలంలో వేతనాలు అందేలా చర్యలు తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు అజ్వేరా పరశురాం, అజ్మీర ఈశ్వర్, నరసింహులు, హీమారాణి, కాంతారావు, పంచాయతీ కార్యదర్శి రవీందర్ పాల్గొన్నారు.

# అనుమతులు లేని విద్యాసంస్థలపై చర్యలు తీసుకోవాలి



**ప్రజాపక్షం / మందమర్రి :** మందమర్రి పట్టణంలోని శివాని విద్యాసంస్థలు ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా వ్యవహరిస్తున్నాయని విద్యార్థి జన సమితి మంచిర్యాల జిల్లా అధ్యక్షుడు బచ్చలి ప్రవీణ్ కుమార్ ఆరోపించారు. ఆదివారం మందమర్రిలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఎలాంటి అధికారిక అనుమతులు లేకుండానే 'శివాని శ్రీరామ్ స్కూల్' పేరుతో కొత్త విద్యా సంస్థను ప్రారంభించేందుకు యాజమాన్యం ప్రయత్నిస్తోందని విమర్శించారు. నర్సరీ నుంచి పీజీ వరకు అడ్మిషన్లు ప్రారంభమంటూ పోస్టర్లు, ఫ్లెక్సీలతో విద్యార్థులను, తల్లిదండ్రులను ఆకర్షిస్తూ ముందస్తు అడ్మిషన్లు చేపడుతున్నారని ధ్వజమెత్తారు. ప్రభుత్వ జీవో నంబర్ 1 ప్రకారం పాఠశాలలకు ఉండాల్సిన సురక్షిత భవనం, ప్లే గ్రౌండ్, ఫైర్ సేఫ్టీ వంటి కనీస మౌలిక వసతులు ఏవీ సదరు సంస్థలో లేవని ప్రవీణ్ కుమార్ పేర్కొన్నారు. భవన నిర్మాణం పూర్తి కాకుండానే, విద్యాశాఖ నుండి షిఫ్టింగ్ అనుమతులు పొందకుండానే పాఠశాల నిర్వహణకు సిద్ధమవ్వడం నిబంధనలకు విరుద్ధమన్నారు. ఒకే క్యాంపస్‌లో స్కూల్, జూనియర్ మరియు డిగ్రీ కళాశాలలు నడపడం విద్యార్థుల భద్రతకు ప్రమాదకరమని ఆందోళన వ్యక్తం చేశారు. విద్యాశాఖ అధికారులు వెంటనే స్పందించి సమగ్ర విచారణ జరపాలని, నిబంధనలు ఉల్లంఘించిన విద్యాసంస్థను సీజ్ చేసి యాజమాన్యంపై కఠిన చర్యలు తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు.

# మతసామరస్యానికి ప్రతీక రంజాన్




**ప్రజాపక్షం/నిజామాబాద్:** మతసామరస్యానికి ప్రతీ రంజాన్ పండగ అని జమాతేఇస్లామి ఆర్గనైజేషన్ ప్రతినిధి హుస్సేన్ అన్నారు. ఆదివారం రంజాన్ పండగను పురస్కరించుకుని నగరంలోని ప్రెస్‌క్లబ్‌లో ముస్లిం జర్నలిస్టులకు ఇఫ్తార్ విందును అధ్యక్షులు పంచరెడ్డి శ్రీకాంత్, ప్రధాన కార్యదర్శి సుభాష్, కార్యవర్గం ప్రెస్‌క్లబ్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేశామన్నారు.ఈ సందర్భంగా అధ్యక్షులు ప్రెస్‌క్లబ్‌లో ప్రతి సంవత్సరం ఇఫ్తార్ విందును ఏర్పాటు చేస్తామని, మత సామరస్యానికి ప్రతీకగా పండగనుజరుపుకుంటామన్నారు. జర్నలిస్టులకు రంజాన్‌శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో పప్పాఖాన్, హేఖ్‌హుస్సేన్, గౌస్, మాజీద్,అసద్, నయీమ్, ముకిత్ పారూకీ,సయ్యద్ ఉస్మాన్, హాసిన్‌అలీ, అన్వర్ ఖాన్, అలీమ్‌కమార్,అజ్మత్‌ఖాన్, సుభాష్, గోవిందరాజ్, రాజు, గణేష్, దయానంద్, అరవింద్, బాలాజీ, భూమేష్, శ్రీధర్, రాజేష్, జర్నలిస్టులు పాల్గొన్నారు.

# పార్టీ బలోపేతం బూత్ స్థాయి కార్యకర్తలతోనే సాధ్యం



**ప్రజాపక్షం/ఖిలా వరంగల్:** బిజెపి పార్టీ బలోపేతం కావాలంటే అది బూత్ స్థాయి కార్యకర్తలతోనే సాధ్యమని వరంగల్ అర్బన్ కోఆపరేటివ్ బ్యాంక్ చైర్మన్ ఎర్రబెల్లి ప్రదీప్ రావు అన్నారు. భారతీయ జనతా పార్టీ వరంగల్ జిల్లా శివనగర్ మండలంలో నిర్వహిస్తున్న పండిట్ దీన్ దయాల్ ఉపాధ్యాయ ప్రశిక్షణ మహాభియాన్ 2026 కార్యక్రమంలో భాగంగా శివనగర్ మండల కార్యశాల నిర్వహించబడింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా బిజెపి రాష్ట్ర నాయకులు, వరంగల్ అర్బన్ కోఆపరేటివ్ బ్యాంక్ చైర్మన్ ఎర్రబెల్లి ప్రదీప్‌రావు హాజరై కార్యకర్తలను ఉద్దేశించి ప్రసంగించారు. ఈ సందర్భంగా ఎర్రబెల్లి ప్రదీప్‌రావు మాట్లాడుతూ బిజెపి పార్టీ బలానికి ప్రధాన ఆధారం బూత్ స్థాయి కార్యకర్తలేనని తెలిపారు. ప్రతి బూత్‌ను పటిష్టంగా నిర్మించేందుకు కార్యకర్తలు కృషి చేయాలని సూచించారు. కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న ప్రజా సంక్షేమ పథకాలను ఇంటింటికి తీసుకెళ్లే బాధ్యత బూత్ స్థాయి నాయకులదేనని ఆయన పేర్కొన్నారు. రాబోయే కార్పొరేసన్ ఎన్నికలను దృష్టిలో పెట్టుకొని ఇప్పటి నుండే బూత్ స్థాయిలో కార్యాచరణ ప్రణాళికను సిద్ధం చేసుకొని ప్రజల్లోకి వెళ్లాలని కార్యకర్తలకు పిలుపునిచ్చారు.బైరి శ్యాంసుందర్, ఆడెపు వెంకటేష్, కూచన క్రాంతి, వైట్ల గణేష్, తమ్మివెట్టి కాంత్రి, నవీన్, శ్రీనివాస్, ఉషా, బండి సుజాత, పార్టీ నాయకులు, మండల పదాధికారులు, బూత్ అధ్యక్షులు, పెద్ద సంఖ్యలో కార్యకర్తలు పాల్గొన్నారు.

# హెల్త్ క్యాంప్ పారిశుద్ధ్య కార్మికులకు నిత్యావసరాల పంపిణీ

**ప్రజాపక్షం/దిల్వార్‌పూర్ :** ప్రజా పాలన కార్యక్రమంలో భాగంగా దిల్వార్‌పూర్,సిర్గాపూర్ గ్రామ పంచాయతీలలో పారిశుద్ధ్య కార్మికుల కోసం ప్రత్యేక ఆరోగ్య శిబిరాన్ని నిర్వహించారు.గౌరవ జిల్లా పంచాయతీ అధికారి శ్రీనివాస్ మండల పంచాయతీ అధికారి గోవర్ధన్ నేతృత్వంలో జరిగిన ఈ కార్యక్రమంలో వైద్య నిపుణులు కార్మికులకు సమగ్ర ఆరోగ్య పరీక్షలు నిర్వహించారు.ఈ సందర్భంగా దిల్వార్‌పూర్ సర్పంచ్ అక్షరా అనిల్,సిర్గాపూర్ సర్పంచ్ చైతన్య శంకర్‌రెడ్డి,ఉప సర్పంచ్ సుఖేష్‌లు మాట్లాడుతూ గ్రామాలను పరిశుభ్రంగా ఉంచే కార్మికుల ఆరోగ్యం పట్ల శ్రద్ధ వహించడం తమ బాధ్యతని పేర్కొన్నారు.ఈ శిబిరంలో భాగంగా పారిశుద్ధ్య కార్మికులకు ఉచితంగా మందులు పంపిణీ చేయడంతో పాటు వారి రోజువారీ అవసరాలకు ఉపయోగపడే సబ్బులు,కొబ్బరినూనె,సర్ఫ్ ప్యాకెట్లు,బట్టల సబ్బులను అందజేశారు.అదేవిధంగా విధి నిర్వహణలో కార్మికుల రక్షణ కోసం చేతి గ్లౌజులు,బూట్లను పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శులు మహేందర్,నాగేషవలతో పాటు వార్డు సభ్యులు,ఏఎస్ఎం శోభ,ఆశా కార్యకర్తలు.హైల్త్ డిపార్మెంట్ సిబ్బంది పాల్గొని పారిశుద్ధ్య కార్మికులకు అవసరమైన ఆరోగ్య సూచనలు అందించారు.

## గ్రామ సేవకులకు నీరాజనం..
# కార్మికులకు ఘన సన్మానం



ప్రజా పక్షం / కెరమెరి:గ్రామ అభివృద్ధిలో పారిశుద్ధ్య కార్మికులు కీలక పాత్ర పోషిస్తున్నారని కెరమెరి సర్పంచ్ పెందోర్ ఆనందరావు కొనియాడారు. ఆదివారం కెరమెరి గ్రామపంచాయతీ కార్యాలయంలో సర్పంచ్ ఆధ్వర్యంలో కార్మికులకు ఘనంగా సన్మాన కార్యక్రమం నిర్వహించారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన 99 రోజుల ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా ఈ వేడుకను చేపట్టారు. నిత్యం పారిశుద్ధ్య పనుల్లో నిమగ్నమై గ్రామాన్ని పరిశుభ్రంగా ఉంచుతున్న కార్మికుల సేవలను గుర్తించి వారిని శాలువాలతో సత్కరించారు. సన్మానం అనంతరం కార్మికులకు స్థానిక ప్రభుత్వ ఆసుపత్రిలో వివిధ రకాల వైద్య పరీక్షలు నిర్వహించారు. నిరంతరం మురికిలో పని చేసే కార్మికుల ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ వహించాలనే ఉద్దేశంతో ఈ పరీక్షలు చేయించినట్లు సర్పంచ్ తెలిపారు. పారిశుద్ధ్య కార్మికుల కృషి వెలకట్టలేనిదని ఈ సందర్భంగా ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు ఆత్రం రాజ్ కుమార్, బామ్నే శ్రీకాంత్, రాథోడ్ శ్రీకాంత్, గ్రామపంచాయతీ కార్యదర్శి గణేష్, కారోబార్ వెంకన్న, సిబ్బంది నరేష్, సంతోష్, గోపి, స్వామి పాల్గొన్నారు.

# ఎడపల్లి హనుమాన్ ఆలయం నూతన కమిటీ ఎన్నిక

ప్రజాపక్షం/ఎడపల్లి:ఎడపల్లి మండల కేంద్రంలోని జై హనుమాన్ ఆలయం నూతన కమిటీని గ్రామస్తులు ఆదివారం ఎన్నుకున్నారు. ఈ మేరకు ఆలయంలో సమావేశమైన స్థానిక సర్పంచ్ కందగట్ల రామచందర్ తో పాటు గ్రామస్తులు ఏకగ్రీవంగా కమిటీని ఎన్నుకున్నారు. కమిటీ అధ్యక్షునిగా మీసాల రాఘవేందర్ ను ఉపాధ్యక్షులుగా రామాగౌడ్, శివ, కార్యదర్శులుగా దుర్గా ప్రసాద్, శ్రీకాంత్ లను, కోశాధికారులుగా పుట్ట యోగేష్, బచ్చు రాజేష్ లను ఎన్నుకున్నారు. అలాగే ముఖ్య సలహాదారులుగా శ్రీకాంత్, జయరాం, జీవన్, విజయ్, సత్యంధర్, కిట్టు గౌడ్లను నియమించారు. ఈ సందర్భంగా నూతన అధ్యక్షుడు మీసాల రాఘవేందర్ మాట్లాడుతూ... జై హనుమాన్ ఆలయ అభివృద్ధికి కమిటీ సభ్యులతో కలిసి కృషి చేస్తానని ఈ సందర్భంగా తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు, యువకులు పాల్గొన్నారు.



# అటవీ శాఖ ఆధ్వర్యంలో ఎదులపాడ్‌లో సోలార్ వెలుగులు



ప్రజాపక్షం / తిర్యాణి:గ్రామాలలో రాత్రి వేళల్లో ప్రజల సౌకర్యార్థం, భద్రత దృష్ట్యా సోలార్ లైట్లు ఏర్పాటు చేస్తున్నట్లు ఫారెస్ట్ రేంజర్ శ్రీనివాస్ తెలిపారు. తిర్యాణి మండలంలోని ఎదులపాడ్ గ్రామంలో అటవీ శాఖ ఆధ్వర్యంలో ఆదివారం రెండు సోలార్ లైట్లను అమర్చారు. అటవీ పరిసర ప్రాంతం కావడంతో రాత్రి సమయంలో ప్రజలకు ఇబ్బందులు కలగకుండా ఉండేందుకు ఈ నిర్ణయం తీసుకున్నట్లు ఆయన పేర్కొన్నారు. అడవి బిడ్డల సంక్షేమం, గ్రామ అభివృద్ధికి అటవీ శాఖ ఎల్లప్పుడూ సిద్ధంగా ఉంటుందని ఈ సందర్భంగా రేంజర్ వివరించారు. చీకటి పడితే భయపడే పరిస్థితి నుండి సోలార్ వెలుగులు ఉపశమనాన్ని ఇస్తాయని అధికారులు తెలిపారు. గ్రామంలో లైట్లు ఏర్పాటు చేయడంపై స్థానిక ప్రజలు ఆనందం వ్యక్తం చేస్తూ అధికారులకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఫారెస్ట్ అధికారులు, సిబ్బంది, గ్రామ పెద్దలు, గ్రామస్తులు పాల్గొన్నారు.

# గ్రామ అభివృద్ధిలో సిబ్బంది కృషి గొప్పది

ప్రజాపక్షం / జన్నారం:గ్రామ అభివృద్ధికి, ప్రజలకు సేవ చేయడంలో గ్రామ పంచాయతీ సిబ్బంది చేస్తున్న కృషి ఎంతో గొప్పదని పోనకల్ సర్పంచ్ జక్కు సుష్మ భూమేష్ కొనియాడారు. జన్నారం మండలం పోనకల్ గ్రామ పంచాయతీలో ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా ఆదివారం మల్టీ పర్పస్ వర్కర్ల (ఎంపిడబ్ల్యూ) సేవలను గుర్తించి వారిని ఘనంగా సన్మానించారు. ఎండ తీవ్రతను దృష్టిలో ఉంచుకుని సిబ్బందికి గ్లూకోజ్‌డి ప్యాకెట్లు, నీటి సీసాలు, టోపీలను పంపిణీ చేసి ప్రోత్సహించారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ గ్రామ పంచాయతీ సిబ్బంది సేవలను ప్రజలు ఎప్పటికీ మరిచిపోలేరని అన్నారు. ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ప్రజా పాలన కార్యక్రమాన్ని విజయవంతంగా అమలు చేయడంలో సిబ్బంది కీలక పాత్ర పోషిస్తున్నారని ఆమె పేర్కొన్నారు. పారిశుద్ధ్యం మెరుగుపరచడంలో వారి శ్రమ వెలకట్టలేనిదని అభినందించారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ అప్పల జలపతి, వార్డు సభ్యులు రజాక్, పంచాయతీ కార్యదర్శి రాహుల్, గ్రామ పంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.

# డ్రంక్ అండ్ డ్రైవ్ ద్వారా 230 మందిపై కేసులు

ప్రజాపక్షం / నిజామాబాద్ అర్బన్: నిజామాబాద్ కమిషనరేట్ పరిధిలో గడిచిన వారంలో (మార్చ్ 9 నుండి మార్చి 14 వరకు) నిజామాబాద్ పోలీసు కమిషనరేట్ పరిధిలోని నిజామాబాద్, ఆర్మూర్, బోధన్ డివిజన్, ట్రాఫిక్ పోలీసు స్టేషన్ పరిధిలోని అన్ని పోలీసు స్టేషన్ సమీపాలలో వారి వారి పోలీసు స్టేషన్ సరిహద్దులలో వాహనాలు తనిఖీ నిర్వహించడం జరిగిందని, ఇందులో మొత్తం 230 కేసులు నమోదు చేయడంతోపాటు వీరినందరిని సంబంధిత కోర్టులలో హాజరుపరచగా వీరికి రూ. 21,60,000 జరిమానా విధించడం జరిగిందని, ఇందులో 14 మందికి వారం రోజుల పాటు జైలుశిక్ష విధించడం జరిగిందని నిజామాబాద్ పోలీసు కమిషనర్ పి.సాయి చైతన్య తెలిపారు. కావున కమిషనరేట్ పరిధిలోని ప్రజలు ముఖ్యంగా ఈ రెండు విషయాలు గమనించాలని తెలిపారు. ప్రజలు మద్యం సేవించి వాహనాలు నడపరాదని, వాహనదారులు వాహనానికి సంబంధించిన పత్రాలు సక్రమంగా తమ వద్ద ఉంచుకోవాలని తెలిపారు.

# జానకి బాయి యూత్ సేవలు అమోఘం



ప్రజాపక్షం/ఎడపలి:గ్రామంలో జానకి బాయి యూత్ సేవలు అమోఘమని స్వచ్ఛందం సేవలు నిర్వహిస్తున్నారని సర్పంచ్ అనురాధ కిషన్ గౌడ్ అన్నారు. మహాలక్ష్మీ ఆలయానికి వచ్చే భక్తులకు నీటి సౌకర్యం కల్పించేందుకు ఎడపల్లి మండలం జాన్కంపేట్ గ్రామానికి చెందిన జానకి బాయి యూత్ అసోసియేషన్ పదో తరగతి 200001 బ్యాచ్ విద్యార్థుల ఆధ్వర్యంలో రూ. 40వేలతో నిర్మించిన మినీ వాటర్ ట్యాంక్‌ను జానకిబాయి యూత్ అసోసియేషన్ సభ్యులతో కలిసి గ్రామ సర్పంచ్ అనురాధ కిషన్ గౌడ్ ప్రారంభించారు. నీటి ట్యాంక్ నిర్మాణం పూర్తి కావడంతో ఆదివారం నీటి ట్యాంక్‌ను ప్రారంభించి వాడుకలోకి తీసుకవచ్చారు. నీటిట్యాంక్ నిర్మాణం పూర్తి కావడంతో ఆదివారం నీటి ట్యాంక్‌ను ప్రారంభించి వాడుకలోకి తీసుకవచ్చారు. ఈ సందర్భంగా భక్తులు జానకిబాయి యూత్ సభ్యులకు ధన్యవాదాలు తెలిపారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ.. పదో తరగతి 20002001 బ్యాచ్ కు చెందిన పూర్వపు విద్యార్థులు గల 2018లో జానకీ బాయి యూత్ సభ్యులుగా ఏర్పడి అనేక సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నారని వారికి పంచాయతీ పాలకవర్గం నుంచి తమ మద్దతు ఉంటుందన్నారు. అనంతరం యూత్ సభ్యులు మాట్లాడుతూ... గ్రామంలో తమ జానకీబాయి యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో అనేక సేవా కార్యక్రమాలు చేపడుతున్నామని అన్నారు. అలాగే స్వయం భూశివాలయం వద్ద ఆలయం వద్ద సైతం మినీ వాటర్ ట్యాంక్ నిర్మాణం చేయడం జరిగిందని, భవిష్యత్తులో మరిన్ని సేవ కార్యక్రమాలు చేపడుతామన్నారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ నీలం కృష్ణ, వార్డు సభ్యులు ఆకారం సాయిలు, మురళి, క్రాంతి, గ్రామ పెద్దలు కిషన్ గౌడ్ చిక్కెల లక్ష్మణ్, మిద్దె చిన్నయ్య, ఉప్పు సురేష్, సత్యనారాయణ, రాజగౌడ్, సుదర్శన్, గంగా ప్రసాద్ యాదవ్, జానకీబాయి యూత్ అసోసియేషన్ సభ్యులు కరుణాకర్, మహేష్, మజీద్, పోశెట్టి, రాజలింగం, సురేష్, భాస్కర్, పవన్, మురళి, ఆవేస్ తదితరులు పాల్గొన్నారు.

# బోథ్ మార్కెట్ చైర్మన్ పదవిని మాదిగలకు ఇవ్వాలి..

ప్రజాపక్షం/బోథ్ :బోథ్ వ్యవసాయ మార్కెట్ నామినేటెడ్ పదవిని మాదిగ కులానికి చెందిన నాయకులకు కేటాయించాలని ఎం.ఆర్.పి.ఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి వెంకటేష్ మహరాజ్ డిమాండ్ చేశారు.అన్ని పార్టీలు ఇప్పటివరకు పార్టీలు మారే నాయకులకు,ఇతర బీసీ కులాలకు చెందిన నాయకులకు కట్టబెడుతూ వస్తున్నారని వెంకటేష్ పేర్కొన్నారు.గత బిఆర్ఎస్ ప్రభుత్వం తన పరిపాలన సమయంలో అన్ని పర్యాయాలు ఈ పదవిని బీసీ మున్నూరు కాపులకు కేటాయించడం జరిగింది.ఒకసారి ఎస్ మాల వర్గానికి కేటాయించింది.తర్వాత వచ్చిన కాంగ్రెస్ కూడా బీసీ మున్నూరు కావు కులానికి కేటాయించారు అని అన్నారు.ఇప్పుడు పార్టీల్లో ఉన్న మాదిగలు మీ పార్టీ జండాలు మోస్తూ వారు భుజాలు వంగిపోతున్నాయి.కానీ వారికి అన్ని పార్టీలు తగిన ప్రాధాన్యం ఇవ్వడం లేదని ఈసారైనా బోథ్ మార్కెట్ చైర్మన్ పదవిని కాంగ్రెస్ పార్టీకి సేవ చేస్తున్న మాదిగ కులానికి కేటాయించాలని అని తెలిపారు.సామాజిక న్యాయం సూత్రం పాటిస్తూ వారి చిత్తశుద్ధిని నిరూపించుకోవాలని వెంకటేష్ డిమాండ్ చేశారు.

# హ్యాపీ సండే.. నిర్వహించిన మునిసిపల్ మెప్మా



ప్రజాపక్షం / నిజామాబాద్ అర్బన్ :హ్యాపీ సండే.. సంతోషాల ఆదివారాన్ని నిజామాబాద్ నగరపాలక సంస్థ మెప్మా ఆధ్వర్యంలో మహిళా సంఘాల సభ్యులకి ఒక ఆటవిడుపును అందించిందని నిజామాబాద్ మునిసిపల్ కార్పొరేషన్ మేయర్ కె. ఉమారాణి అన్నారు. ఆదివారం 99 రోజుల కార్యక్రమం ప్రజాపాలన అభివృద్ధిని పురస్కరించుకొని నిజామాబాద్ నగర పాలక సంస్థ లో మహిళా సంఘాల సభ్యులకి మ్యూజికల్ చైర్, అంత్యాక్షరి, చదరంగం తదితర పోటీలు నిర్వహించి ఆనందాన్ని, ఆడవిడుపును మెప్మా ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొని నగర మేయర్ మాట్లాడుతూ మహిళలుగా రోజువారి కుటుంబ నిర్వహణకు అలుపెరుగక పనిచేస్తు ఉంటారని అలాంటి మహిళలందరికి సెలవు అయినా నేటి ఆదివారం ఆనందాల ఆదివారం నిర్వహించడం, మహిళల్లో సంతోషాన్నిచూడడం చాలా ఆనందాన్ని ఇచ్చిందన్నారు. ఈ సందర్భంగా మహిళా సంఘాల ద్వారా వివిధ స్టాళ్లను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ మునిసిపల్ రీజినల్ డైరెక్టర్ జి. శ్రీనివాస్ రావు, నిజామాబాద్ మునిసిపల్ కమిషనర్ దిలీప్ కుమార్, సుడా చైర్మన్ కేశవేణు, డిప్యూటి కమిషనర్ రవిబాబు, శానిటేషన్ సిబ్బంది, మహిళా సంఘాల సభ్యురాళ్లు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# బంబరలో మల్టీ పర్పస్ వర్కర్లకు ఘన సన్మానం



ప్రజాపక్షం / వాంకిడి:గ్రామ అభివృద్ధిలో మల్టీ పర్పస్ వర్కర్లు కీలక పాత్ర పోషిస్తున్నారని బంబర సర్పంచ్ బెండరే కృష్ణాజీ కొనియాడారు. రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన ప్రజా పాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా ఆదివారం వాంకిడి మండలం బంబర గ్రామంలో సర్పంచ్ ఆధ్వర్యంలో వర్కర్లకు ఘనంగా సన్మాన కార్యక్రమం నిర్వహించారు. గ్రామ అభివృద్ధి కోసం నిరంతరం కృషి చేస్తూ ప్రజలకు సేవలందిస్తున్న వీరిని శాలువాలతో సత్కరించి, విధులకు అవసరమైన సామాగ్రిని అందజేశారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ గ్రామ పరిశుభ్రత, అభివృద్ధి కార్యక్రమాల్లో కార్మికుల శ్రమ వెలకట్టలేనిదని అభినందించారు. ప్రభుత్వ పథకాలు ప్రజలకు చేరవేయడంలో వారు ముందుంటున్నారని, గ్రామాన్ని అభివృద్ధి పథంలో నడిపించడంలో వారి పాత్ర ముఖ్యమని పేర్కొన్నారు. గ్రామ అభివృద్ధి కోసం ప్రతి ఒక్కరూ బాధ్యతతో పనిచేయాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ జాడే సంతోష్, వార్డు సభ్యులు ఆకారపు శైలేష్, బూరి సాలక్క, మహాత్మా రంజన, ఫీల్డ్ అసిస్టెంట్ రామకృష్ణ చారి, కాంగ్రెస్ నాయకులు కర్పిత రామచందర్, గ్రామస్థులు పాల్గొన్నారు.

# మందగూడలో ....

ప్రజాపక్షం / తిర్యాణి:మల్టీ పర్పస్ వర్కర్లు చేస్తున్న సేవలు అభినందనీయమని మందగూడ గ్రామ పెద్దలు కొనియాడారు. తిర్యాణి మండలంలోని మందగూడ గ్రామంలో ప్రజాపాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా గ్రామపంచాయతీ ఆధ్వర్యంలో పారిశుద్ధ్య కార్మికులకు ఆదివారం ఘనంగా సన్మాన కార్యక్రమం నిర్వహించారు. ప్రతి రోజు గ్రామాన్ని శుభ్రంగా ఉంచుతూ ప్రజల ఆరోగ్యం కోసం కృషి చేస్తున్న వర్కర్లను గుర్తించి వారికి శాలువాలు కప్పి పూలమాలలతో సత్కరించారు. ఈ సందర్భంగా గ్రామ పెద్దలు మాట్లాడుతూ గ్రామ పరిశుభ్రత కోసం ఎండ వాన లెక్కచేయకుండా కార్మికులు పడుతున్న కష్టం ఎంతో విలువైనదని పేర్కొన్నారు. పారిశుద్ధ్య నిర్వహణ బాగుంటేనే ప్రజలు ఆరోగ్యంగా ఉంటారని వారి కృషిని అభినందించారు. గ్రామ అభివృద్ధికి ప్రతి ఒక్కరూ సహకరించాలని ఈ సందర్భంగా కోరారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్, ఉపసర్పంచ్, వార్డు సభ్యులు, పంచాయతీ కార్యదర్శి, పెద్దలు, గ్రామస్తులు పాల్గొన్నారు.